
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 27, జనవరి 2025 | 16 పేజీలు



## ఇందిరమ్మ రాజ్యం లో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుంది



16లో.. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



## మల్టీ లెవెల్ మార్కెటింగ్ పై

# ఫోకస్..



2 లో..

**సాంకేతికతతో పెరుగుతున్న సైబర్ మోసాలు**
**అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీస్ శాఖ**
**అవగాహన కల్పిస్తున్నప్పటికీ మోస పోతున్న వైనం**
**అవసరం లేని లింకులు క్లిక్ చేయవద్దని ప్రచారం చేస్తున్న పోలీసులు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**
సాంకేతికత వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వినియోగం కూడా అదే రీతిలో కొనసాగుతుంది. కొన్ని సందర్భాల్లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి కొన్ని సందర్భాల్లో నష్టాలకు గురిచేస్తుంది. పోలీస్ శాఖ సైబర్ మోసాలపై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విద్యార్థులు, యువత, ప్రజలను చైతన్య పరుస్తుంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఆన్లైన్ సాంకేతికతను ఉపయోగించుకొని సైబర్ మోసగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఆశకు పోతున్న ప్రజలు సైబర్ కేటుగాళ్ల మాయలో పడిపోతున్నారు. దీంతో ఖాతాల్లో పైకాన్ని సైబర్ మోసగాళ్లు సాంకేతికత సహకారంతో డ్రా చేసుకుంటున్నారు.

10 లో..

## సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి

# అందిస్తాము



**దోసుకోవడం, దాసుకోవడం మాకు రాదు, మాది ప్రజా ప్రభుత్వం**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హసన్‌పర్తి, పభాతవార్త:**
రాష్ట్రప్రభుతం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందిస్తామని గృహనిర్మాణ, సమాచార, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలనలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానీ ప్రారంభిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ప్రజలను పూర్తిగా మరిచిపోయి పాలన మర్చిపోయి కేవలం వాళ్ళు స్వతహాగా డబ్బు సంపాదించేటువంటి కార్యక్రమమే గత ప్రభుత్వం పెట్టిందన్నారు. గ్రామాల్లో ఒక రేషన్ కార్డు కావాలా ఒక ఇల్లు కావాలా అని ఎప్పుడుకూడా ప్రజల దగ్గరికి వచ్చిన పాపాన పోలేదు అన్నారు. సోనియా గాంధీ గారు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గారు ఎలక్షన్ల ముందు మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఏవైతే హామీలు..

16లో..



2 లో..

## రోడ్డు ప్రమాదంలో మరణించిన

# మధ్యప్రదేశ్ వలస కార్మికులు





**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం మామునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఆటోలు ప్రమాదానికి గురికాగా ఒక ఆటోలో మధ్యప్రదేశ్ కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన. ఆరుగురు వలస కార్మికులు మరణించడం విషాదంగా మారింది. ఒక ఆటోలో ఎనిమిది మంది మధ్యప్రదేశ్ చెందిన పలక కార్మికులు ప్రయాణిస్తుండగా మరో ఆటోలో ఆటో డ్రైవర్. మాత్రమే ఉన్నారు ఇందులో. నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ యజమాని సంతోష్ చౌహాన్ 48 కుమార్తులై ఆర్తి చౌహాన్ 20 కిరణ్ చౌహాన్ 12 ఘటనలోనే మృతిచెందగా ఎంజీఎం ఆస్పత్రిలో కుమారుడైనకన్నా చౌహాన్ 7 చికిత్స పొందుతూ మృతి చెందాడు.



# వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంక్షేమపథకాలను అందించేందుకు సమర్థవంతంగా కృషి.. – జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాంలతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని..

# మల్టీ లెవెల్ మార్కెటింగ్ పై ఫోకస్..

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే పోలీస్ శాఖ అధికారులు సైబర్ మోసాలపై విస్తృత ప్రచారము నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల అక్కడక్కడ సైబర్ మోసాలకు పలువురు గురవుతున్నారు. అమాయకులు, నిరక్షరాస్యులు, మహిళలు, సాంకేతికతపై అవగాహన లేని వారిని లక్ష్యంగా పెట్టుకొని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. చదువుకోని వారు కాకుండా విద్యావంతులు కూడా సైబర్ మోసగాళ్ల మోసాలకు గురవుతున్నారు. వాట్సప్, ఫేస్బుక్, మ్యాట్రిమోనీ, ఓఎల్ఎక్స్ తదితర ఆన్లైన్ యాప్ లు ఫోన్ లోకి వచ్చే మెసేజ్ ల లింకులు ఈమెయిల్ తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఎంత అప్రమత్తంగా ఉండాలనుకున్నప్పటికీ ఏదో ఒక సందర్భంలో మోసపోక తప్పడం లేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్కడో ఒకచోట ప్రతిరోజు సైబర్ మోసగాళ్ల వలలో ఎవరో ఒకరు చిక్కుకుంటున్నారు. పోలీస్ శాఖ అధికారులు ఎన్ని రకాల సూచనలు ఇస్తున్నప్పటికీ పెడచెవిన పెట్టి అత్యాశకు పోయి డబ్బు నష్టపోతున్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో అనేక కేసులు సైబర్ మోసాలు కింద నమోదయ్యాయి. ఖాతాల్లో డబ్బులు కట్ అయితే వెంటనే అప్రమత్తమై టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని పోలీస్ శాఖ అధికారులు అవగాహన సదస్సులో ప్రజలకు వివరిస్తున్నారు. అయినప్పటికీ అత్యాశ బాధితుల పాలిట శాపంగా తయారైంది. ఖాతాల్లో ఉన్న పైకము హ్యాకర్ చేతికి వెళ్లకుండా పాటించాల్సిన పద్ధతులను పోలీస్ శాఖ అధికారులు వివరిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కొంతమేరకు ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన ఏర్పడిన నేపథ్యంలో సైబర్ కేటుగాళ్లు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పై దృష్టి పెట్టి మోసాలకు పాల్పడుతున్నారు. చైన్ సిస్టం మార్కెటింగ్ పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు జారీ చేసి అమాయకులను మోసం చేస్తున్నారు. మల్టీ లెవెల్ ల్ మార్కెటింగ్ స్కీములను నడిపే కేటుగాళ్లు ఎక్కువమంది విదేశాల్లోనే ఉండి పిరమిడ్ రాకెట్ నడుపుతున్నట్లు సమాచారం. భారీ లాభాలతో అమాయకులను నష్టపరుస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల జాగ్రత్త వహించాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. అనుమానాస్పద ప్రకటనలు వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ జోలికి వెళ్లవద్దని మోసపూరిత ప్రకటనలు సైబర్ మోసానికి గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా ఎలాంటి లోన్ యాప్ లను ఫోన్ లో ఇన్ స్టాల్ చేసుకోవద్దని కస్టమర్ కేర్ నెంబర్లకు గూగుల్ సెర్చ్ చేయవద్దని పేర్కొంటున్నారు. తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి పాస్వర్డ్, డిపి పిన్ నెంబర్లు అడిగితే చెప్పవద్దని పేర్కొంటున్నారు. ఫేస్ బుక్, వాట్సప్ లలో తెలియని వ్యక్తులు చేసే వీడియో కాల్స్ కు స్పందించవద్దని, తెలియని వారికి వివరాలు చెప్పవద్దని సూచిస్తున్నారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఎలాంటి వివరాలను అందజేయవద్దన్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతంలో పలువురు సైబర్ మోసాలకు గురైన వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఓ ప్రాంతం లో ప్రైవేట్ జాబ్ చేసే వ్యక్తి కి సైబర్ మోసగాళ్లు వాట్సప్ ద్వారా పరిచయం చేసుకొని మోసాలకు గురైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఇలా ఉండగా డిజిటల్ అరెస్ట్ పేరుతో కూడా ఖాతాల్లో ఉన్న పైకాన్ని సైబర్ మోసగాళ్లు డ్రా చేసుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. మొదటగా వ్యక్తికి కొరియర్ సర్వీస్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఆ తర్వాత రకరకాల విషయాలను తెలియపరచి సదరు వ్యక్తి ఖాతాలో ఉన్న డబ్బంతా మాయం చేస్తున్నారు. ఈ విషయమై పోలీస్ శాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అవగాహన సదస్సులు నిర్వహించి కళాబృందాలతో ప్రదర్శనలు ఇప్పించి ప్రతి ఒక్కరి ని చైతన్యపరిచి సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఇన్వెస్ట్మెంట్ పేరుతో సైబర్ మోసాలు కూడా జరుగుతున్నాయి . వాట్సప్, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా సదర్ వ్యక్తికి ఆన్లైన్లో లింకులు పంపిస్తారు. లింకు క్లిక్ చేసి అందులో వచ్చే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని సదరు వ్యక్తుల నుండి వివరాలను తెలుసుకొని ఖాతాల్లోని పైకాన్ని సైబర్ మోసగాళ్లు స్వాహా చేస్తున్నారు. ఇన్వెస్ట్మెంట్ పేరుతో కూడా సైబర్ మోసాలు జరుగుతుండడంతో కేంద్ర హోంశాఖ అప్రమత్తయింది. ఈ క్రమంలో సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా పెద్ద ఎత్తున సైబర్ క్రైమ్ లో నివారణకు ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రతి ఒక్కరు సైబర్ మోసగాళ్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు!

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆర్ట్స్ కళాశాలలో విద్య బోధనతో పాటు క్రీడలు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను, విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల సర్వతోముఖాభివృద్ధికి బోధన బోధ నేతర సిబ్బంది సహాయ సహకారాలు అవసరమన్నారు. అనంతరం విద్యార్థులకు అధ్యాపకులకు, బోధ నేతర సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఎన్సిసి అధికారులు. అధ్యాపకులు అధ్యాపకులు, సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఈసంనారాయణ




ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగం సెమినార్ హాలులో నెహ్రూ యువకేంద్ర, వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు క్రీడలమంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం సహకారంతో మత్తు,మాదకద్రవ్యాల నియంత్రణపై రెండు రోజులపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనిఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకుల ముగింపు సమావేశానికి చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువగా యువత ఉన్నదేశం భారతదేశం అని, మత్తుకు మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటికి బానిసలై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.భారవిశర్మ, డా.ఎల్.పి.రాజ్ కుమార్, డా. ఆకులపల్లి మధు, బానోతు దేవిలాల్, బానోతు మహేందర్, సింగారం ప్రవీణ్ , చిట్యాల రాజు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి శిక్షణ పొందిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ మహిళా కళాశాలలో గణతంత్ర వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :

యూనివర్సిటీ పీజీ మహిళా కళాశాలలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ మాట్లాడుతూ ఆదివారం మనము ఈ స్థితిలో ఉండడానికి ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధనేతర తదితరులు పాల్గొన్నారు.



### రోడ్డు ప్రమాదంలో మరణించిన

## మధ్యప్రదేశ్ వలస కార్మికులు

మొదటిపేజీ తరువాయి

సంతోష్ చౌహాన్ భార్య చామా బాయ్ 40 కొడుకు ముఖేష్ 20 ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు ఆటో డ్రైవర్లైన ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన రాపర్తి సాగర్.45 రెండు కాళ్లకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నాడు మరొక ఆటో డ్రైవర్ మహమ్మద్ షకీల్ పున్నెలు వాసి చికిత్స పొందుతున్నాడు వీరంతా మధ్యప్రదేశ్ భోపాల్ ప్రాంతంలోని లలితా నగర్కు చెందిన వారిగా గుర్తించారు. ప్రమాద సమయంలో లారీ డ్రైవర్ మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు, పోలీ సులు చెబుతున్నారు.

## కేయూ అధ్యాపకులు రజనీకాంత్‌కు యువశాస్త్రవేత్త పురస్కారం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ జీవశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ మార్క రజనీకాంత్ యువ శాస్త్రవేత్త అవార్డు 2025 కు ఎంపికయ్యారు. ఈ అత్యుత్తమ పురస్కారమును వెజిటేస్ సొసైటీఫర్ రీసెర్చ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అలీగర్ విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సదస్సులో బహుకరించారు. రజనీకాంత్ బయోటెక్నాలజీ లో ఆచార్య ఎన్ రామస్వామి దగ్గర పీహెచ్డీని పూర్తిచేశారు. రజినీకాంత్ 30కిపైగా జాతీయ అంతర్జాతీయ జర్నల్సులలో వ్యాసాలతో పాటు రెండుపుస్తకాలను కూడా ప్రచురించాడు. డాక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ ఈ అత్యుత్తమ పురస్కారం తన తల్లిదండ్రులు, గురువులకు మరియు జీవ సాంకేతిక విభాగానికి అంకితం ఇచ్చానన్నారు. డాక్టర్ రజనీకాంత్ ను కేయూ ఉపకులపతి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి సురేష్ లాల్ ఆచార్య ఎన్ రామస్వామి డాక్టర్ టి.శాస్త్రి డాక్టర్ పి శ్రీనివాస్, బోధన బోదనేతర పరిశోధక, విద్యార్థులు అభినందించారు.

## యూనివర్సిటీని అభివృద్ధిపథంలో తీసుకపోదాం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ని అబివృద్ధిపథంలో తీసుకోనిపోదాం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించి, ఉద్యోగులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, రుసా నిధులుతో పరిశోధన వేగవంతం చేయనునట్టు తెలిపారు. విశ్వవిద్యాలయ నివేదిక వివేచన -న్యూస్‌లెటర్" వాల్యూం20, ఇష్యూ 1 ని వైస్ ఛాన్సలర్ చేతులమీదగా ఆవిష్కరించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోధనా, బోధనేతర ఉద్యోగులు, పార్ట్ టైం టీచర్‌లు, విశ్రాంత ఉద్యోగులు కు నిర్వహించిన క్రీడా పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఫైనాన్సు ఆఫీసర్, డీన్‌లు, ప్రిన్సిపాల్‌లు, విభాగ అధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

# బిజెపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

*భూపాలపల్లి రూరల్ , జనవరి 26, ప్రభాతవార్త:*

భూపాలపల్లి జిల్లాలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డిఆధ్వర్యంలో 76గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి గారు విచ్చేశారు అనంతరం కీర్తి రెడ్డి గారు మాట్లాడుతు మొదటగా ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు మరియు భారతదేశ పాలన యొక్క పవిత్ర గ్రంథాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ దార్శనిక కృషికి నేను హృదయపూర్వక నివాళులర్పిస్తున్నాను అని, భారత గణతంత్ర రాజ్య ఆవిర్భవానికి కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన సమయమిది. భారతీయుల ఆశల, ఆకాంక్షలకు ప్రతీకైనా మన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా, సమానత్వం, ప్రజాస్వామ్య విలువులకు కట్టుబడి ఉంటామనీ, ఈ గౌరవప్రదమైన రోజున, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రజాస్వామ్య నైతికతని నిలబెట్టుకుంటామని మరియు ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్న విక్షిత్



భారత్‌కు సహకారం అందిస్తామని కీర్తి రెడ్డి గారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బట్టు రవి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ గారు కంబాల రాజన్న గారు మందల రఘునాథరెడ్డి గారు సత్యవతి సయ్యద్ గాలిప్ గీస సంపత్ కుమార్ సభవత్ నాగరాజ్ నాయక్ ఊరటి మునేందర్ కరివేద మనోహర్ రెడ్డి గారు నాంపల్లి కుమార్ తాటికంటి రవికుమార్ గారు రాజు , వేణు రావు , రాకేష్ రెడ్డి , నవీన్ రావు ,మునిందర్ , భాగ్య , కోరే సుధాకర్ ,విజ్యగిరి సురేందర్ దొంగల కుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కాటారం, జనవరి 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరన్, పంతాకని సడువలి, వూర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, వంగల రాజేందర్ చారి, రామిళ్ల రాజు, మేడిగడ్డ దుర్గారావు, కొండపర్తి రమేష్, జాతీ శ్రీశైలం, ఊరుగొండ లింగయ్య, చల్ల శేఖర్, బొడ్డు సుధాకర్, గడ్డం చిన్న చంద్రుదయ్య, చకినాల రాజయ్య, చందా శ్రీనివాస్, కాటారపు రాజమొగిలి, మానేం రాజబాపు, జాగిరి మహేష్, అజ్మీర దేవానాయక్, కొండా తిరుపతి, వేములవాడ రాజబాపు, బొడ్డు మధూకర్, ఏలుపుల రమేష్, పున్నం సతీష్, శ్రీరాముల రజనీకాంత్, పోత సంతోష్, గట్టు రమేష్, ఓలపు శ్రీనివాస్, తోట చంద్రయ్య, తోట బాపు, గంట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

*భూపాలపల్లి టౌన్, జనవరి 26, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక భగత్ సింగ్ కాలనీ పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఆమోదించి అమలు చేసినటు వంటి రోజు కాబట్టి ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదువుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా మన పరచడంలో విఫలమైందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాదని మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. విలువలు, సమాన హక్కులు, అన్ని మతాలకు స్వేచ్ఛ, మనుషులను మనుషులుగా చూడడం ఇవన్నీ కూడా భారత రాజ్యాంగం ద్వారానే రావడం జరిగిందని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాత రాజు సతీష్, కోరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తాళ్ల పోశం, రవి, తిరుపతి, యాకుబ్, గోలి లావణ్య, వనిత రజిత స్వరూప సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తుంది....

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

.. **టేకుమట్ల జనవరి 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విజయోత్సవ ర్యాలీ లో కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీడీవో పనస అనిత అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ టేకుమట్ల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేయడం జరిగిందని 74 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, 11 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు, రేషన్ కార్డు దారులకు, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అందజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు అవుతాయని, ఎవరు అధైర్య పడకూడదని, ఫిబ్రవరి మార్చి నెలాఖరుకల్లా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి కళ్యాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు, లబ్ధిదారులు, ఆయన ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారామెడికల్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్



**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని బాబు పారా మెడికల్ కళశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పారా మెడికల్ కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో పారా మెడికల్ కళశాల ప్రిన్సిపాల్ ఫకీల్, డైరెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఏసిఎస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

–జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ ప్రశాంత్

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి కె ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, మాజీ జడ్పీటీసీ, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అంగోత్ సుగుణ, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, డైరెక్టర్‌లు చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, ఐలి రాజబాపు, బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, దండ్రు రాజయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి ఎమహేశ్వరి–రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, కుంభం రమేష్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, కుమార్, తిరుపతి, గౌని సుధాకర్, అయిత శకుంతల, సుజాత, సొసైటీ సిఈఓ ఎడ్ల సతీష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**చిట్యాల, జనవరి 26 ప్రభాతవార్త;** చిట్యాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో తాహ సిల్దార్ హేమ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్, వ్యవసాయ మార్కెట్ లో చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ బిక్షపతి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మహిళా సమైక్య కార్యాలయంలో ఏటీఎం మంజుల, కాంగ్రెస్, బి ఆర్ఎస్ బిజెపి, కార్యాలయాల ఎదుట మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, అల్లం రవీందర్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కాకతీయ హైస్కూల్లో కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్, వివిధ కుల అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

*కోల్ బెల్ట్, జనవరి 26, ప్రభాత వా ర్త*

భూపాలపల్లి ఏరియాలోని బిఎంఎస్ బ్రాంచి ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాల పల్లి వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజంధర్ జెండా ఆవిష్కరణ చేసినారు.. ఈ గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి బ్రాంచి కార్యదర్శి రేణికుంట మల్లేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా భారత దేశ ప్రజలందరూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం , మత స్వేచ్ఛ, దేశమంతట స్వేచ్ఛగా ప్రయాణించడం, వాక్ స్వేచ్ఛ, కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ పాన్రాల మల్లేష్ , బ్రాంచ్ కోశాధికారి రఘుపతి రెడ్డి , బిజెపి అర్బన్ అధ్యక్షులు కందుల సంపత్ , కోరే సుధాకర్ , నాంపల్లి కుమార్ . ఫిట్ కార్యదర్శి నాగుల రాజన్న , అడప రాజు, ముఖ్య నాయకులు సదానందం , రూపేష్ , సారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# దేశ పౌరులందరికీ పవిత్రమైనది భారత రాజ్యాంగం

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

దేశ పౌరులందరికీ పవిత్రమైనది భారత రాజ్యాంగం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు అన్నారు. హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ పవిత్రమైనదని, భారతీయ పౌరులందరికీ కులమతాలకు అతీతంగా రాజ్యాంగం పవిత్రమైనదని అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈసందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాపోటీల్లో విజేతలైన కోర్టు సిబ్బంది మరియు న్యాయవాదులకు ప్రధాన న్యాయమూర్తి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిలన జడ్జీ ఎన్.రామచంద్రా రావు, అడిషనల్ జూనియరన సివిల్ జడ్జీ జి.అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అనితావని, అడ్వోకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్లా మహేందర్, ఉపాధ్యక్షులు



ఎన్.విష్ణువర్ధన్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, పి.పి ఏదులాపురం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు చల్లా మధు, శ్రీనివాస చారి, రఫీక్, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, న్యాయవాదులు మంగళంపల్లి రాజుకుమార్, ఇందారపు శివ కుమార్, సంగెం రవీందర్, వేషాల రవీందర్, అశోక్ రెడ్డి, ఎస్.ప్రశాంత్, రజినీకాంత్, కాళిదాస్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది

-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త** భారత రాజ్యాంగం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆదివారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు శ్రీను బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. జాతీయ పతాకం అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలను అందజేసి ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను గుర్తు చేసేదే గణతంత్ర దినోత్సవం

-కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య

-కేంబ్రిడ్జిలో ఘనంగా గణతంత్ర దినోత్స వేడుకలు


**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని ఏ1 కేంబ్రిడ్జి హైస్కూల్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకే కాకుండా రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తు చేస్తుం దన్నారు. జనవరి 26 భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని, ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారికత కల్పిస్తుందని, ఇది మనందరం గర్వించాల్సిన రోజని, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య




సమరయోధులను స్మరించుకోవాలని అన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగాడా పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కేంబ్రిడ్జి పాఠశాల వ్యవస్థాపకులు తాటి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు అన్నమనేని పృధ్వీధర్ రావు, షకీల్, ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, కొండగొర్ల రాంనారాయణ, బీరెల్లి మహేష్, నాయిని కల్యాణ్, బోధన, బోధనేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న రేగులగూడెం ఏఈఓ

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో ఆదివారం కాటారం మండలం రేగులగూడెం వ్యవసాయ విస్తరణాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న మహమ్మద్ అస్మ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాటారం, జనవరి 26, ప్రభాతవార్త

కాటారం సబ్ డివిజన్ మండలాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కాటారం, మహముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లో ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు, కార్మికులు, కర్షకులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా బయలు దేరి జాతీయ జెండాల వద్ద జనగణమన అంటూ విద్యార్థులు తమ దేశ భక్తిని చాటుకున్నారు. కాటారం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాటారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మంతెన మౌనికతో పాటు ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ప్లాంటేషన్‌ను సందర్శించిన పిసిసిఎఫ్



**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త** కాటారం మండలం కొత్తపల్లి అటవీ పరిధిలో 60హెక్టార్‌లలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌ను ఆదివారం కంపా హైదరాబాద్ పిసిసిఎఫ్ డాక్టర్ సి.సువర్ణ సందర్శించారు. ఈసందర్భంగా ప్లాంటేషన్ బాగుందని, ప్లాంటేషన్ అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలను సంబంధిత అటవీ అధికారులకు చేశారు. కార్యక్రమంలో వారితో పాటు సిసిఎఫ్ కాళేశ్వరం డాక్టర్ బి. ప్రభాకర్, భూపాలపల్లి డిఎఫ్ఓ ఎం.నవీన్ రెడ్డి, భూపాలపల్లి ఎఫ్ఆర్ఓ భస్వ నరేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి కాటారం మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, నాయకులు జిల్లెల్ల శ్రీశైలం యాదవ్, మంత్రి సునీల్, చీర్ల తిరుపతి రెడ్డి, చీర్ల అశోక్ రెడ్డి, బొంతల రవీందర్ ముదిరాజ్, చీర్ల బాపురెడ్డి, ఆత్మకూరి స్వామి యాదవ్, కస్తూరి తిరుపతి, ముద్రకోళ్ల సుధాకర్,ఇంజాపూరి సదానందం, కోడెల కోటన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి..

-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

-పిహెచ్‌సీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జాతీయ పతాకాన్ని డాక్టర్ మౌనిక ఎగుర వేశారు. కార్యక్రమంలో వారితో పాటు డాక్టర్ హరిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్‌లు తిరుపతి రెడ్డి, ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 26*

అర్హత కలిగిన చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు నేడు రాయపర్తి మండలం, మహబూబ్ నగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా,ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను,తుది లబ్ధిదారును ఎంపిక చేసి,అర్హులైన లబ్ధిదారులందరికీ మంజూరైనా పత్రాలను అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, పథకాలను లాంఛనంగా ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఒక గ్రామం ఎంపిక చేసి, రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది, మిగతా అన్ని గ్రామాల్లో మార్చి 31 కల్లా పథకాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విని అనంతరం పథకాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాల అర్హులైన వారికి మంజూరైన పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు, జీహెచ్ఎంసి మినహా రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాయపర్తి మండలం మహబూబ్నగర్ గ్రామంలో నేడు పథకాలు ప్రారంభించినట్లు తెలిపారు, అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు అనర్హులను ఎంపిక చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు, గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు, ప్రజలు సమన్వయంతోని ఉండాలని, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు,అన్నదాతలకు అధికంగా చేయూతనిస్తు పెట్టుబడి సహాయం కింద ఏటా 12,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు, వచ్చే నెల నుండి ఒక వ్యక్తికి ఆరు కిలోల రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం అందించినట్లు తెలిపారు,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన, స్వల్పకాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రారంభించినట్లు, రానున్న రోజులలో మిగిలిన అన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు, ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మర కళ్యాణ్ గౌడ్, మండల సీనియర్ నాయకులు, పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త




## ఉత్తములకు ప్రశంసాపత్రాలు.

*శాయంపేట జనవరి 26 , ప్రభాతవార్త:*



ఉత్తమ సేవలు అందిస్తున్న వివిధ శాఖల అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టర్ ప్రావీణ్య ప్రశంస పత్రాలు అందజేశారు. మండల వ్యవసాయ అధికారి గంగాజమున, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్, కానిస్టేబుల్ సతీష్ లకు కలెక్టర్ ప్రావీణ్య ప్రశంస పత్రాలను అందజేశారు.

# మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**ఏ.ఐ.యు.కె.ఎస్. వరంగల్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి**

*జనవరి 26 ప్రభాతవార్త బాలసముద్రం :*

వ్యవసాయ రంగంలో రైతువ్యతిరేక సంస్కరణలు తీసుకువస్తూ, దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్రలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వ విధానాలను దేశ రైతాంగం ఐక్యంగా ప్రతిఘటించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) దేశవ్యాప్త నిరసన కార్యక్రమం పిలుపులో భాగంగా హన్మకొండ బస్టాండ్ సెంటర్ లో ఏ.ఐ.యు.కె.ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగాన్ని, కార్యకలాపాలను ప్రైవేట్ కార్పొరేట్ మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవసాయ మార్కెట్ జాతీయ విధాన ముసాయిదాను విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది దేశ వ్యవసాయ రంగానికి చాలా ప్రమాదకరమని, రైతుల యొక్క భూమిని, పంటను మరియు స్వేచ్ఛ మార్కెట్లను అన్నింటిని దూరం చేసి, కార్పొరేట్ కబంధహస్తాల్లోకి అప్పగించే చర్యలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ రైతు వ్యతిరేక ముసాయిదాను వెంటనే మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం 60 రోజులుగా పంజాబ్ రైతు శ్రీ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేస్తున్న నిరాహార దీక్షను విరమింప చేసే చర్యలు మోడీ ప్రభుత్వం చేపట్టాలని కోరారు. మోడీ ప్రభుత్వం సబ్కా సాథ్, సబ్కా వికాస్, అంటూ చేసే ప్రచారం దేశంలోని కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రమే వర్తిస్తున్నదని, కార్మిక, కర్షకుల సంక్షేమాన్ని, ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానికి గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సూచనలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశంలోని రైతులందరినీ ఐక్యం చేసి మరోసారి ఢిల్లీని దిగ్బంధిస్తామని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) జిల్లా కోశాధికారి మైదం పాణి, టి.యు.సి.ఐ. జిల్లా నాయకులు అర్షం అశోక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రు, లక్ష్మక్క, సుగుణ, యాకలక్ష్మి, ఎల్లమ్మ, కుమారస్వామి, సతీష్, సుధాకర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## శాయంపేటలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

*శాయంపేట, జనవరి 26, ప్రభాతవార్త:*

మండల పరిధిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్లో సీఐ



పి.రంజిత్ రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫణిచంద్ర, పీహెచ్సీలో డాక్టర్ సాయిక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామక్రిష్ణ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శాయంపేట టౌన్ అధ్యక్షుడు గాజె రాజేందర్ జెం డాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని, సంబురాలు చేసుకున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో జెండాలు ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

# కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ ను సన్మానించిన రజక సంఘం.

*శాయంపేట, జనవరి 26, ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఇటీవల తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ గా బాసని చంద్రప్రకాష్ ఎన్నికైన సందుకు ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ ను నియమించడం చాలా సంతోషకరమన్నారు. ఆయన గతంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా శాయంపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలను అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, సామల రవీందర్, బాసని వెంకటపతి, పసునూటి రమేష్, బూర కుమారస్వామి,రజక సంఘ నాయకులు నడిగొట్టు సాంబయ్య, పైండ్ల రమేష్, కొత్తపెల్లి రవి, నడి కొట్టు సాంబయ్య, మొగిలి,రాజు, పున్నం సదానందం, అఖిల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో భాగంగా నాలుగు పథకాలు ప్రారంభం

*వేలేరు జనవరి 26 ప్రభాతవార్త.*

ప్రజా పాలనలో భాగంగా ఈరోజు వేలేరు మండల కేంద్రంలోని చల్లపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రోగ్రాంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈరోజు ప్రారంభించడం జరిగింది ప్రారంభానికి జంగా రాఘవరెడ్డి ఆయిల్ పేట్ చైర్మన్ అధ్యక్షతన పథకాల లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగా రాఘవరెడ్డి ఆయిల్ పేట్ చైర్మన్, మండల తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్, మండల ఎస్సై ఏ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ

.వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ అని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణిఅధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా: చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే మన ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్దిదారులు పునరుత్తేజంతో తమ జీవితాన్ని కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాల తో ధైర్యంగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వారికి ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం వారు ప్రయాణించే బ్యాటరీ వాహనాలకే వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఒక డబ్బా తో కూడిన ఏర్పాటు తో ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని, త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు జిల్లా ను అన్ని అంశాల్లో ముందు ఉంచేలా కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఈ ప్రత్యేక శిబిరాలు తెలంగాణా రాష్ట్రం లోనే మొదటిసారిగా మన ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను వినియోగించుకొని మరింత ధైర్యంతో వారిలోని వైకల్యాన్ని దాటి ముందడుగు వేయాలని సూచించారు. దివ్యాంగులు కూడా సమాజం తో అన్ని విధాలా పోటీ పడాలని, వారు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించేలా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యాంగుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు.అలింకో సంస్థ ప్రతినిధి శివ సాయి గారు మాట్లాడుతూ మా సంస్థ తరపున దివ్యాంగులకు ఎన్నో ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని, మా అలింకో సంస్థ సేవలను అభినందించిన గౌరవ మంత్రివర్యులు శ్రీమతి దనసరి సీతక్క గారు ములుగు జిల్లాలోని దివ్యాంగులకు కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన వారికి సహాయ ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాడు చేయాలని ఆహ్వానించడంతో ములుగు జిల్లాలో ఇంత మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో ముందుగా సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాది .కారిని శిరీష మాట్లా డుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో దివ్యాంగు లకు సహాయ ఉపకరణాలు అందించేందుకు గత రెండు నెలల క్రితం జిల్లాలో ములుగు, వస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్దిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ములుగు గిరిజన భవన్ లో ములుగు, వెంకటాపూర్, కొత్తగూడ మండలాలకు చెందిన లబ్దిదారులకు నేడు ఇక్కడ సహాయ ఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం లో 155 మంది లబ్ది దారులకు గాను 25 లక్షల రూపాయల విలువచేసే 322 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యాంగులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళ్ళు 32, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు 39, వీల్ చైర్స్ 39, వినికిడి యంత్రాలు 30, మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు 151 మొదలగునవి, అలింకో సంస్థ హైదరాబాద్ వారి సహకారం తో "సామాజిక అధికారిత శివిర్" లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించడం జరిగింది. అనంతరం మంత్రి, కలెక్టర్ దివ్యంగులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, డి.ఎస్.పి రవీందర్, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, పూజారి మాణిక్యం, లబ్దిదారులైన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

***ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :***

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్క రించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్పి శభరిష్, ఓ ఎస్ డి మహేష్ బాబా గీతే, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు మంత్రి, కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. ఎస్సీ కార్పొరేషన్ కమ్యూనిటీ బోర్వెల్/ట్యూబ్ వెల్ చెక్కులను, 20.00 కోట్లు చెక్కులను మంత్రి, కలెక్టర్ పంపిణీ చేశారు.వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, పశువైద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, సివిల్ సప్లయి, విద్యుత్తు, ఆర్టీసీ, హౌసింగ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.



# ములుగు వార్త

## జిల్లా ఉత్తమ పంచాయతీ అధికారిగా పోలురాజు

**మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**పోలురాజును అభినందించిన మంత్రి సీతక్క**



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త:** ములుగు మండలంలోని మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పోల రాజుకు జిల్లా ఉత్తమ అధికారి అవార్డు అందజేశారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో బెస్ట్ ఎంప్లాయ్ గా అతన్ని జిల్లా కలెక్టర్ ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కల చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు. పంచాయతీ కార్యదర్శి గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పోలురాజు ములుగు జిల్లాలో పలు గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శి గా సేవలందించారు. అటు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూనే టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా ఉద్యోగులను ప్రోత్సహిస్తున్నారు. మల్లంపల్లి గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన తడి చెత్త పొడి చెత్త ను వేరుచేసి సెగ్రికేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేశారు. అలాగే నర్సరీని వినూత్నంగా అభివృద్ధి చేయడం ప్లాస్టిక్ బాటిల్లను రీసైక్లింగ్ చేయడం వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టినందుకుగాను అతనికి జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు వరించింది.

## ఔను ఆయన ఉత్తమ అధికారే

**జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపికైన అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు అడిషనల్ కలెక్టర్ ,డిఆర్డిఓ పిడిగా జెడ్పి సీఈఓ గా సమర్థవంతంగా విధులు**

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**



ములుగు, జనవరి 26, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో ఒకే అధికారి 3 శాఖల ఇన్చార్జి చేపట్టి సమర్థవంతంగా పాలన చేపడుతున్న అడిషనల్ కలెక్టర్ సంపత్ రావును జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. ఈ మేరకు ఆయన ప ం చా య ి తీ రా జ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సంపత్ రావు గత ఏడాది కాలం క్రితం ములుగు జిల్లాకు బదిలీపై వచ్చారు డిఆర్డిఓ పిడిగా సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారు. అలాగే అడిషనల్ కలెక్టర్ పంచాయతీ రాజు గా, సీఈఓ గా విధులు నిర్వర్తిస్తూ ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు మంత్రి సీతక్కల అభినందనలు అందుకున్నారు. ములుగు జిల్లాలో పనిచేస్తున్న అధికారుల్లో ఆయనకు ఎంతో మంచి పేరు ఉంది తాను చేపట్టిన వివిధ శాఖల్లో ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ ఎలాంటి కాంట్రవర్సీ లేకుండా సమర్థవంతంగా విధినిర్వహణ చేపడుతూ పలువురికి ఆదర్శంగా మారారు. అలాంటి అధికారికి జిల్లా బెస్ట్ ఆఫీసర్ అవార్డు రావడం పలువురు హృదయాల్లో నిలిచిపోయారు. మూడు శాఖల అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష పదవి చేపట్టి వారి సంక్షేమానికి సైతం పాటుపడుతున్నాడు. ఆయన ఎంపిక పట్ల జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ

**ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కలనెరవేరబోతుంది**
**ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే 6 గ్యారంటీలు అమలు చేశాం**
**నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలి.**
**మంత్రి సీతక్క.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నేర వేర బోతుందని, ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే 6 గ్యారంటీ పథకాలను అమలు చేశామని, రాఘవపట్నం గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని, నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం గోవిందరావు పేట మండలం రాఘవ పట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను



ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలందరు కలిసి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 ఈరోజు నుండి ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లు గా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉంటే అందరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ప్రజలు ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఏ ఓ సురేష్ కుమార్, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపి డి ఓ జవహర్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ సతీష్, ఎంపీ ఓ శరత్ కుమార్, ఆర్ ఐ రాజేందర్, ఈజీఎస్ అధికారి ప్రసన్న రాణి, గ్రామ కార్యదర్శులు, భూక్య సారయ్య, రంగాపూర్ కార్యదర్శి రబ్బాని, మచ్చాపూర్ బుసాపూర్ కార్యదర్శి అశోక్, స్థానిక అధికారులు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, లక్నవరం మత్స్యశాఖ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జట్టి సోమయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్, జిల్లా పార్టీ సీనియర్ నాయకుడు కణతల నాగేందర్,కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు పేండం శ్రీకాంత్, జిల్లా కార్య నిర్వాణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి, మిర్యాల యాదగిరి రెడ్డి, కోడగడ్డ మాజీ ఉపసర్పంచ్ఏనుగు శేఖర్ రెడ్డి, భూక్య సుమలత, సూది రెడ్డి జయమ్మ, రాఘవపట్నం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంటెం సూర్యనారాయణ, రామ్మోహన్, జాకీర్, శిడం సాంబయ్య, బాల కొమురయ్య, కమలాకర్, వీరభద్రయ్య, రాఘవపట్నం గ్రామ అధ్యక్షురాలు బోడిగం అనసూర్య, పాయం సరూప, కంటం సాంబలక్ష్మి, నేహా కార్టూన్, దబ్బగట్ల లలిత, దబ్బా గట్ల రజిని, పంగా శ్రీనివాస్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, గొంది కిరణ్, జక్కు రణదీప్ గౌడ్, రామ్మోహన్, సతీష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంకంపెల్లి గ్రామసభలో అడిషనల్ కలెక్టర్

**పేదలకోసమె ప్రభుత్వ పథకాలు,,**
**జాబితాలో లేని వాళ్ల అర్జీలు పెట్టుకోవాలి**
**అడిషనల్ కలెక్టర్ మహెందర్ జీ**



**తాడ్వాయి ప్రభాతవార్త (26జనవరి)** , మండలంలోని అంకంపెల్లిని అడిషనల్ కలెక్టర్ మహెందర్ జీ సందర్శించారు. ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా ఎంపిడిఓ వసునావాణి అద్యక్షతన జరిగింది. డిప్యూటితహశిల్దార్ సురేష్ ఇందిరమ్మ ఇండ్లు,,రైతుభరోసా,, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరైన లబ్దిదారుల జాబితాను చదివి వినిపించారు. పెర్లురానివాల్లు కౌంటర్లలో అర్జీలను సమర్పించాలని కోరారు. పంచాయితీ కార్యదర్సి శారద, అగ్రికల్చర్ అధికారీ రైతుభరోసా ను తెలిపారు. కొత్తగా అర్జీలు జిరాక్షీప్రతులను అందజేయలని సూచించారు. ప్రజలుకూడ బారీ ఎత్తున హాజరుకావడం చాలాబాగుంది. ప్రజాపాలనకు మంచి స్పందన వచ్చింది. గిరిజన ప్రజలు గ్రామసభకు తరలివచ్చి కావలసిన సమస్యలను అడిగి తెలుసు కోవడం ఎంతొ బాగుందన్నారు. అన్నిగ్రామాలలొ అంకం పేల్లివలెనె ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తెస్తె తప్పకుండా పరిస్కారం చేస్తారని తెలిపారు. తప్పకుండా ప్రజలకోసం మంజూరైన పథకాలు అమలుచేయడం ప్రభుత్వం బాద్యతగా ఉంటుందన్నారు. గ్రామస్తులు పెద్దఎత్తున అర్జీలను సమర్పించారు.మెడికల్ క్యాంపును నిర్వహించారు ఎ ఎన్ ,ఎం లు ఆశావర్కర్ ,ఈకార్యక్రమంలొ అధికారులు, అంకంపెల్లి మాజి సర్పంచు వట్టం సరోజన బాలరాజు ,మాజిసర్పంచు మంకిడి సంతోష్, పీల్డ్ అస్టెంటు, మాజిసర్పంచు ఇర్పసనీల్ దొర ప్రజాప్రతినిథులు, కాంగ్రేసు, టిఆర్ ఎస్, బిజెపి, టిడిపి నాయకులు హాజరయ్యారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*గోవిందరావుపేట ప్రభాత వార్త*



మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్,పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సృజన్ కుమార్, పోలీసు స్టేషన్ లో సీఐ గద్దె రవీందర్ , మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జవహర్ రెడ్డి, వివిధ గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, జాతీయా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## మండలంలొ ఎగిరిన మువ్వె న్నల జెండా

*తాడ్వాయి ప్రభాతవార్త (26జనవరి)*

మండలంలొ గణతంత్ర్యదినోత్సవం గనంగా జరిగింది, మువ్వెన్నల జెండాను ఏగురవేశారు. మండలకేం ద్యరమైన తహశీల్దార్,ఎంపిడీఓ,పోలీస్ స్టేషన్, సాహకారసంఘం, కళాశాల, ఆశ్రమపాఠశాలలు, తాడ్వాయి,కొడిశల, మేడారం ఊరట్టం కాల్వపెల్లి, బయ్యక్కపేట, పోచాపురం, కస్తూర్బ హైస్కూల్ గిరిజనబాలికల కళాశాల, హైస్కూల్స్ కాటాపురం, ఇందిరానగర్,బీరెల్లి నార్లాపురం, ప్రాథమిక పాఠశాలలు, మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. పలువురు అధికారులకు అవార్డులు!! మండలంలొని పలువురు అధికారులకు గణతంత్రదినోత్సవం రోజునథ జిల్లాకేంద్రంలొ మంత్రిచేతులు మీదుగా అవార్డులను,ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు. ప్రజలకు సేవలను అందించిన ఉత్తమ అధికారులకు అవార్డులను ప్రధానం చేశారు. మరికొందరికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈసారి మండలంలొ చాలామంది అవార్డులకు ఎంపిక కాకపోవడం పైఅధికారులు దృష్టిపెట్టక పోవడమే కారణమని తెలుస్తుంది.





# ఏటూరునాగారం వార్త

## భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

*ప్రభాతవార్త ఏటూరునాగారం:*

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘణపురంలో చోటు చేసుకుంది. ఎస్సై తాజొద్దీన్ కథనం ప్రకారం. మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం చెందిన గంజి రంజిత్ (32) భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది ఆదివారం ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు. భార్య స్వాతి గత 15 రోజుల క్రితం భర్త అయిన రంజిత్ తో గొడవపడి పినపాక ఆయిన తల్లిగారింటికి వెల్లింది 15 రోజులు గడిచినప్పటికీ రావడం లేదని మనోవేదనకు గురై ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.రంజిత్ కనిపించకపోవడం లేదని ఇరుగుపొరుగు వారు గమనించారు. ఈవిషయం పోలీసులకు తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని రంజిత్ మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు

## సంక్షేమ పథకాలకు శ్రీకారం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ శ్రీనివాస్**



**ప్రభాత వార్త ఏటూరునాగారం** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఏటూరునాగారం మండలం ముల్లెకట్ట గ్రామంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎంపీడీవో రాజ్యలక్ష్మియా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, తహసీల్దార్ గుర్రం జగదీశ్వర్, మండల ప్రత్యేక అధికారి రామపతి, ఎస్సై తాజుద్దీన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, ఎంపీవో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి నీ చిత్ర మిశ్రాఐఏఎస్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మువ్వన్నెల జెండా ఎగరవేశారు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో రమాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి మరియు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు పలు ప్రైవేట్ కార్యాలయాల ముందు మువ్వన్నెల జెండా రెపరెపలాడింది .అనంతరం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఐటీడీఏ పరిధిలో వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులని మరియు సిబ్బందిని పి ఓ చిత్ర మిశ్రా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు

# బల్దియా లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మేయర్ గుండు సుధారాణితో కలసి జాతీయ జెండా ఎగురవేసిన కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే ....**

**ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బంది కి ప్రశంసా పత్రాల అందజేత..**

**వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం..**

**66 డివిజన్లలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చిన దరఖాస్తులు I, 45,543**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

76 వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జీడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయం లో మేయర్ శ్రీమతి గుండు సుధారాణితో కలసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బంది కి మేయర్ తో కలసి కమిషనర్ ప్రశంసా పత్రాల అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన కార్పొరేటర్లు, బల్దియా ఉద్యోగులకు వారు బహుమతుల ప్రధానం చేశారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీం కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి పల్లం పద్మ ముష్కమల్ల అరుణ గుండు చందన రమా తేజస్వి అరుణ కుమారి బసవరాజు శిరీష ఇమ్మడి లోహిత మరుపల్ల రవి దిడ్డి కుమారస్వామి నల్లా స్వరూప రాణి చింతాకుల అనిల్ కుమార్ జన్ను శిభారాణి అరుణ విక్టర్ బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన నగర ప్రజలకు, స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, పాత్రికేయులకు ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నేడు జాతి, కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా గ్రామ, గ్రామాన జాతీయ యావత్తూ మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగురవేసే శుభదినం భారత దేశపౌరులు స్వేచ్ఛా సమానత్వం పెంపొందించుటకు ఎందరో మహనీయులు భారత స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి స్వరాజ్యాన్ని సాధించారు. త్యాగాల పునాదులపై సాధించుకున్న స్వాతంత్రంకు అసలైన సార్ధకత చేకూర్చేందుకు మహనీయుల ఆశలు, ఆశయాలు నెరవేర్చేందుకు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో అభివృద్ధి, ఆనందపు వెలుగులు నింపేందుకు, దేశాన్ని ఏక తాటిపై ఉంచేందుకు, స్వరాజ్యం సాధనే లక్ష్యంగా దేశం కోసం రాజ్యాంగాన్ని రూపొందించుకొని అమలు పర్చుకున్న శుభదినం నేడు. స్వాతంత్ర్య పోరాట అమర వీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన, పారదర్శక పాలన ద్వారా, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ మహానగర పాలక సంస్థ అధ్వర్యంలో సమగ్ర అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈరోజు నుండి ప్రారంభించబోవు నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు జారీ మరియు ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలు మన మహానగరపాలక సంస్థ పరిధిలో అమలుపరచటకై 66 డివిజన్లలో ప్రతిపాదనలు మొత్తం స్వీకరించిన దరఖాస్తులు 1,45,543 వాటిపై వెరిఫై చేయగా పక్కా ఇల్లు లేకుండా స్థలం కలిగిన వారి జాబితా 29,802 మరియు పక్కా ఇల్లు లేని స్థలము కూడా లేని వారి జాబితాగా గుర్తించబడిన 72,245 లను మరియు కొత్త రేషన్ కార్డు కొరకు స్వీకరించిన జాబితా నుండి అర్హులుగా 7276 ను గుర్తించి గ్రామసభల ద్వారా ఆమోదం పొందడం జరిగింది మరియు గ్రామ సభలో ఇంకనూ అర్హతలు కలిగిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానించగా మొత్తం రేషన్ కార్డుల కొరకు 20,816 మరియు ఇందిరమ్మ ఇండ్లకు గాను 15944 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. వాటిని కూడా త్వరలోనే పరిశీలన చేసి అర్హులను గుర్తిస్తామని తెలిపారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సాదారణ నిధుల క్రింద 111.89 కోట్ల రూపాయలతో వ్యయంతో 957 అభివృద్ధి పనులు చేపట్టగా 41 కోట్ల వ్యయంతో 478 పనులు పూర్తయ్యాయని మిగిలిన వివిధ పనులు పురోగ దశలలో ఉన్నాయి. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 7కోట్ల 10 లక్షల రూపాయల వ్యయంతో 54 పనులు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంబిస్తామని గతంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 187 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. బల్దియా ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులు వేగవంతంగా పూర్తి చేసి వేసవి సెలవులలోగా అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. వరంగల్ నగరంలోని లక్ష్మీపురంలో 4 ఎకరాల విశాల స్థలంలో 24 కోట్ల రూపాయల వ్యయంతో అదేవిధంగా హనుమకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద 2 ఎకరాల్లో నిర్మిస్తున్న మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. స్మార్ట్ సిటీ పథకం క్రింద 944 కోట్ల 67 లక్షల రూపాయల వ్యయంతో 108 అభివృద్ధి పనులు మంజూరు కాగా, అందులో 432 కోట్ల 58 లక్షల రూపాయల వ్యయంతో 57 అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. 51 అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని హైదరాబాద్ నగరానికి ధీటుగా అభివృద్ధి చెదుతున్న వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 4,170 కోట్లు కేటాయించామని తెలిపారు. నగరంలో పోగైన చెత్త రవాణాకు 350 స్వచ్ఛ ఆటోలు, 82 ట్రాక్టర్లు, 2 బాబ్ కార్ట్ లు, మరియు రోడ్లను శుభ్ర పరచడానికి 12 పెద్ద స్వీపింగ్ యంత్రాల ద్వారా నిర్వహణజరుగుతున్నది. 12 జెసిబిలు, 15 కంఫాక్టర్లు, 16 డెంపర్ ప్లేసర్లు, 5 టిప్పర్లను ఉపయోగిస్తున్నామని దేశంలో తొలిసారిగా నగరంలోని అమ్మవారిపేటలో 15లీలిదీ, 10 లీలిదీ రెండవ ఫీకల్ స్లిడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని నగర అవసరాల దృష్ట్యా మరొక 150 రీలిదీ సామర్థ్యం కలిగిన ప్లాంటును ఏర్పాటుకు అమ్మవారిపేటలో కొనసాగుతున్న నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి నందు 5546 వీధి కుక్కల జంతు జనన నియంత్రణ ఆపరేషన్లు చేశాం. అదనంగా మరొక అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను నిర్మిస్తున్నాం.వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి నందు కోతుల బెడద నివారణ కొరకు 4,848 కోతుల ను పట్టి వాటిని ఏటూరు నాగారం అడవులకు తరలించాం. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి లో 3 కమేళాలు నిర్వహించబడుచున్నవి.ఇందిరా మహిళా శక్తి పథకం కింద 1300 మంది సభ్యులకు వ్యక్తిగత యూనిట్లు మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా 93 గ్రూప్ యూనిట్లు మంజూరు చేసి ఏర్పాటు చేశాం. గ్రేటర్ వరంగల్ పరిధిలో ఇప్పటికే 5 ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించుకున్నాం. మరో నాలుగు క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో 260 ప్రభుత్వ పాఠశాలలోని 30 వేల విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టి అందించడం జరిగింది. ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ పథకంలో భాగంగా మొదటి విడతలో 33 వేల మంది వీధి వ్యాపారులకు పదివేల చొప్పున మంజూరు చేసి 10 లక్షల జనాభా కేటగిరీలో జి డబ్ల్యు ఎం సి దేశంలోనే మొదటి స్థానంలో కొనసాగుతున్నది. రెండవ విడతలో 19 వేల 266 మంది వీధి వ్యాపారులకు 20 వేల చొప్పున ఋణాలు మంజూరు చేయడం జరిగింది. మూడో విడతలో 6357 మంది వీధి వ్యాపారులకు 50,000 చొప్పున లోన్ మంజూరు చేశాం. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ను జాతీయస్థాయిలో అగ్రగామిగా నిలిపినందుకు కృషి చేసిన మెప్మా అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాను. గ్రేటర్ పరిధిలో ప్రతినెల 77 వేల 768 మందికి చేయూత పెన్షన్లు ఇస్తున్నాం. ఇందులో 25356 వృద్ధులకు, 8998 వికలాంగులకు, 32446 వితంతులకు, 1952 చేనేత కార్మికులకు, 642 కల్లుగీత కార్మికులకు, 6011 బీడీ కార్మికులకు మరియు 2363 ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. నగర ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన "మై జిడబ్ల్యుఎంసీ మొబైల్ యాప్" ద్వారా బల్దియాలో అందిస్తున్న వివిధ రకాల సేవలు సమగ్రంగా సునాయసంగా తెలుసుకోవచ్చు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా నేరుగా బాధితుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే, సమగ్ర కుటుంబ సర్వే, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ప్రతిష్టాత్మకంగా నేటి నుండి అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వేను గౌరవ మేయర్ గుండు సుధారాణి, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో విజయవంతం చేసిన అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.



## మాట ఇచ్చాం.. అమలు చేస్తున్నాం

**-మంజూరి పత్రాల పంపిణిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త*

గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం మంజూరి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో 133మంది ఇందిరమ్మ




గృహాలు, 80 రేషన్ కార్డులు, 8మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా లబ్ది చేకూరుస్తున్నామన్నారు. అలాగే సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులతో కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఎవరు విడదీయలేరన్నారు. వారి కోసం ప్రభుత్వం సన్న ధాన్యాన్ని బోనస్ ద్వారా రైతు భరోసా పంట రుణమాఫీ వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు అమల్లోకి వస్తాయన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకూడదని అర్హులైన వారందరికి తప్పకుండా లబ్ధి జరిగేలా చూస్తామన్నారు. కాగా గ్రామంలో 30 ఎకరాల స్థలంలో రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కాబోతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోనే అమీనాబాద్‌ను అభివృద్ధిలో ముందుంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, ఎంపిడివో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సిద్దెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర పై కోడిగుడ్ల దాడి యత్నం.

**సొంత పార్టీ యువ కార్యకర్త సాహసం.**

**పోలీసులు అదుపులో యువకుడు.**

*శాయంపేట, జనవరి 26, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నాలుగు పథకాల అర్హుల లబ్ధిదారుల జారీలో భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పై సొంత పార్టీ కార్యకర్త కోడిగుడ్లతో దాడి యత్నం జరిగిన ఘటన శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... సొంత పార్టీ కార్యకర్త ప్రభుత్వ పథకాలు అందలేదని గ్రామానికి చెందిన బొమ్మకంటి ప్రశాంత్ ఎమ్మెల్యే పైకి కోడిగుడ్లు విసిరాడని పేర్కొన్నారు. భయభ్రాంతులకు గురైన ప్రజానికనీకంను గమనించిన ఎమ్మెల్యే జారుకునే ప్రయత్నం చేస్తుండగా ఇంకా కొంతమంది అడ్డుకొని ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. పరుగులు తీసే క్రమంలో బొమ్మకంటి ప్రశాంత్ ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం దాడి యత్నానికి పాల్పడినసొంత పార్టీ కార్యకర్త ఫోటో తమ ఫ్లెక్సీ లో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు అసభ్యకరంగా బూతులు తిట్టుకుంటూ ఫ్లెక్సీలో యువకుడి ఫోటో ను చించి వేశారు. దీనిని చూసిన ప్రజలు ముక్కు మీద వేలేసుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనే బాగున్నదని అనుకోవడం చర్చనీయంగా మారడం గమనర్హం.



## మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఐదుగురుమృతి,ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్యశార ద

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

ఖమ్మం వరంగల్ మామునూరు హైవే రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఖమ్మం నుంచి ఐరన్ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న భారీ వాహనం అదుపుతప్పి అటువైపు వెళుతున్న రెండు ఆటో లపై పడడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరూ ఎంజీఎం లో ఒక్కరూ చనిపోయారు. గాయపడ్డ ఇద్దరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులను స్వస్థలాలకు తరలించాలని.. నిమిత్తం 108 వాహనాల ద్వారా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స ఆ దించుటకు ఎంజిఎంకు పంపిస్తూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు. ట్రక్ డ్రైవర్ మద్యం త్రాగి డ్రైవ్ చేయడం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతన్ని మామునూరు పోలీసుల కస్టడీలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు అనంతరం ఎంజీయంలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ ఘటనా స్థలంలో సిపి అంబర్ కిషోర్ ఝ,డీసీపీ రవీందర్ , మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాసిల్దార్ లో నాగేశ్వరరావు, ఆర్ యూఅండ్ బి. ఈఈ జితేందర్ రెడ్డి ఎం.హెచ్.ఓ సాంబశివరావు తదితరులు ఉన్నారు.



## నిరంతర ప్రక్రియలోనే పథకాలు:

### మండల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు

*భీమదేవరపల్లి జనవరి 26 ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నిరంతర ప్రక్రియ ద్వారానే పొందుతారని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల ప్రారంభ కార్యక్రమం ఎంపీడీవో వీరేశం అధ్యక్షతన ప్రారంభించగాముఖ్యఅతిథి మండల స్పెషల్ ఆఫీసర్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక లోపాల వల్ల లబ్ధిదారుల రాకపోతే తిరిగి మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, నిరంతర ప్రక్రియ అని అర్హతలు ఉన్న వారందరికీ పథకాలు పొందుతారని అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికకు పంచాయతీ సెక్రటరీలు ఈనెల 16 నుండి 26 వరకు సొంత పనిగాకృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం మండల అధికారులు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా పొందిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాగితాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ మండల వ్యవసాయ అధికారి పద్మ ఎంపీ ఓ నాగరాజు ఏపీవో కుమారస్వామి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాచర్ల సదానందం ,డబ్బా శంకర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవి, చిట్టంపల్లి ఐలయ్య ఊస కోయిల ప్రకాష్, తదితర గ్రామాల నాయకులు గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## దేశ బలం ఆయుధాలలో కాదు యువత జ్ఞానంలో ఉంది

### మామునూర్ ఎసిపి తిరుపతి

### అంగరంగ వైభవంగా ఏకశిలా జూనియర్ కళాశాలల స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్

ఐనవోలు,ప్రభాతవార్త

దేశ బలం ఆయుధాలతో కాదని యువత జ్ఞానంలోనే ఉందని మామునూర్ ఎసిపి తిరుపతి అన్నారు.ఆదివారం ఏకశిలా జూనియర్ కళాశాలలు సంయు క్తంగా పున్నేలు క్రాస్ రోడ్డు సమీ పంలో గల ఏకశిలా ఈ టెక్నో స్కూల్ లో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్య క్షతన స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ అం గరంగ వైభవంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మామునూర్ ఏసిపి తిరుపతి,సినీ గేయ రచయిత,గా యకుడు కాసర్ల శ్యామ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎన్నో ఆశలతో, ఆశయాల తో మీరు ఉన్నతస్థాయిలో ఉండా లని అనుకుంటారని వారి ఆశలను ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు.స్వామి వివేకానంద చెప్పినట్లు బాహ్య సౌదర్యం కొ నంటే అంత: సౌదర్యం గొప్పదని కావున విలువలతో కూడిన క్రమ శిక్షణ జీవితం అవలంబించాలని కోరారు. కాలం విలువ గుర్తించిన వారే విజయ సోపానాలు పొందు తారని,ఎవరి సమయం వారికి మంచి అవకాశాలు ఇస్తుంది కానీ, దానిని సద్వినియోగం చేసుకున్న వారే విజేతలుగా నిలుస్తారన్నారు. మనం చేసే కృషిని బట్టే ఫలితాలు ఉంటాయని,కాలంతో యుద్ధం,కష్టం తో సావాసం చేస్తేనే విజయం నీవ శమవుతుందని తెలిపారు.సినీ గేయ రచయిత,గాయకుడు కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మనం ఎంత ఉన్నత స్థా యిలో నిలిచామనేది అనేది ము ఖ్యమని,అందరి జీవితాలు ఒకేలా మొదలైతాయని కానీ ఎవరైతే కృ షి,పట్టుదలతో ముందుకు వెళ్తారో వారే విజేతలు అవుతారన్నారు .సోమరిగా బతకడం సులభమే కానీ, ఏ రోజైతే తనకు తాను మా రుతానని నిర్ణయం తీసుకున్న స మయం కష్టంగానే ఉండవచ్చు కానీ అది మిమ్మల్ని ఉన్నతస్థాయిలో ఉంచుతుందన్నారు. ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని,ఉపాధ్యా యుల సమిష్టి కృషిని, యాజమా న్య ఆశయాలను దృష్టిలో ఉంచు కొని మనసు నియంత్రతో కష్టపడి కాక ఇష్టపడి చదివి ఉన్నత శిఖ రాలు అధిరోహించడమే మాకు ఇచ్చే గొప్ప గురుదక్షిణ అన్నారు. అదేవిధంగా ఏకశిలా విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలు ఏకశిలా కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో విజయ డంకా మోగించాయనిడంలో అతిశయోక్తి లేదని తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్స రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ద్వితీయ సంవత్స రం పూర్తి ఫీజు మినహా యింపు ఉంటుందని,అంతేకాక ద్వితీయ సంవత్స రంలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, ఐఐటి నీట్ పోటీ పరీక్షల్లో అర్హులైన విద్యార్థులకు నగదు పారితోషికం ప్రకటించారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్క ృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి ,ముచ్చ జితేందర్ రెడ్డి,కళాశా లల ప్రిన్సిపల్స్ ఇ. తిరుపతి రెడ్డి,జి సుధాకర్ రెడ్డి,రాజి రెడ్డి, అధ్యాప కులు, విద్యార్థిని,విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.




## ఏకశిల డీజీ స్కూల్ లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవా ర్త

వరంగల్ శివనగర్ లోని ఏకశిల డిజి స్కూల్ లో "76 వ గణతంత్ర దినోత్స వం " వేడుకలు ఘనంగా జరిగాయి. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెల్పుతూ దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని అన్నారు. స్వాతంత్రం రావడానికి, మనం స్వేచ్ఛగా జీవించడానికి ఎంతోమంది త్యాగం చేసారని వారి త్యాగాన్ని కొనియాడారు. తరువాత కార్యక్రంలో భాగంగా గత వారంరోజులుగా జరిగిన ఖిస్పోర్ట్స్ ఫెస్టీ లో తమ ప్రతిభను చూపి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ వేషధారణలో వారి వారి నాట్యకళా రీతులను , జాతీయ గీతాలాపనలతో అందరిని ఆకట్టుకున్నారు. వారి ఉపన్యాసాలతో, పాటలతో అందరిని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుంది...

### రైతు భరోసా ఆత్మీయ భరోసా పథకాల ఆవిష్కరణలో..

### కూడా చైర్మన్ ఇనుగా ల వెంకట్రామిరెడ్డి..

ప్రభాత వార్త ఎల్క తుర్తి

మండలంలోని వీరనారాయణ పూర్ గ్రామంలో మంత్రి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలను జనవరి 26 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సందర్భంగా వీరనారాయణపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేయగా కొంతమంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఆదివారం రోజున గ్రామానికి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి లబ్ధిదారుల కు ప్రత్యక్షంగా రైతు భరోసా స్కీమ్ ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్స వం అనంతరం ఈ సందర్భంగా మాట్లాడారు ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో తోపాటు వీరనారాయణ పూర్ ను ప్రభుత్వము దృష్టి పెట్టిందని ఈ సందర్భంగా అన్నారు కొత్తగా క్షేత్రస్థాయిలో పరిశీలించగా ఆహారభద్రత కార్డుల విషయంలో నూతనంగా ఏర్పాటు చేయగా అదేవిధంగా ఇండ్లు లేనివారినీ ప్రభుత్వ అధికారులు గుర్తించారాని వాటిని మళ్లీ పరిశీలన చేసి నిర్థించుతారని అన్నారు ఈ సందర్భంగా అన్నారు కొంతమంది లబ్ధిదారులకు వారి చేతుల మీదనుండి ప్రారంభించగా వారితో మాట్లాడారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనేటివి నిరంతర ప్రక్రియని మండల కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ల ద్వారా ఉచిత కరెంటు ఉచిత గ్యాస్ ఇండ్లు ఆత్మీయ భరోసా లాంటి ప్రభుత్వం అందిస్తున్న స్కీములను ప్రతి ఒక్కరు రానివారు అప్లై చేసుకోవాలని అన్నారు . మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తోపాటు గ్రామ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావులు మాట్లా డుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అప్పుల కుప్పగా అప్పటి ప్రభుత్వాలు చేసిందని ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం కార్యకర్తలు జీర్ణించుకోలేక అభివృద్ధిని చూడలేక భదునం చేస్తూ జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు ఇది సరైన పద్ధతి కాదని సంక్షేమ పథకాలను వారు కూడా మాతో దృష్టిసారించి గ్రామాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని వారు సూచించారు గ్రామసభలలో ఇలాంటివి మాట మాట్లాడడం టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సరికాదని సంక్షేమ పథకాలను మాతో కలిసి నడవడం అలవాటు మార్చుకోమని అన్నారు కొందరు గ్రామాలలో అభివృద్ధి చూడలేక ఓర్వలేని మాటలు మాట్లాడడం సరికాదని ఈ సంధర్భంగా అన్నారు.. ఈ కార్యక్రమంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తోపాటు మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి గ్రామ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు సంతాజి గోలి రాజేశ్వరరావు నర్సింగరావు అశోక్ రెడ్డి డా రమేష్ వెంకన్న మహేందర్ శ్రీకాంత్ ప్రభుత్వ అధికారులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- సంక్షేమపథకాలను అందించేందుకు సమర్థవంతంగా కృషి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాంలతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీవిద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, కరాటే, మార్షల్ ఆర్ట్స్ ప్రతిభ వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అదేవిధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ.64కోట్ల 9లక్షల చెక్కును, స్త్రీనిధి కింద రూ.6కోట్ల 30లక్షల చెక్కులను మహిళలకు అందజేశారు.అనంతరం పోలీస్, వైద్య, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవన, చేనేత, పౌరసరఫరాలు, వ్యవసాయ, అటవీ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, మత్స్యశాఖ, విద్యా శాఖ, పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా, ఎక్సైజ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీసీపీ, ఏఎస్పీ సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వసంత, సిపిఓ పాపయ్య, డీసీఎస్ఓ సరస్వతి, డీఈఓ రమేష్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయపతాకాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఏఓ మన్సూర్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- జడ్పీకార్యాలయంలో జెండావిష్కరణ..:**

జనగామ జిల్లాకేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తో కలిసి జడ్పీ సీఈఓ మాధురీషా ఆదివారం జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..:**

ఆదివారం, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రధాన సమావేశ మందిరంలో సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా, రోహిత్‌సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు పాల్గొన్నారు.అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అందరినీ ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, అడ్మినిస్ట్రేషన్ అధికారి మన్సుర్, వివిధ శాఖల చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు వారి కుటుంబ సమేతంగా, సంబంధిత ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*బచ్చన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త :*

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.టి ప్రకాష్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్లికార్జున్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ హమీద్, పిఏసిఎస్‌లో ఛైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఐకేపీలో ఏపీఎం నాగేశ్వరరావు, పశువైద్య ఆసుపత్రిలో పశువైద్యాధికారి నాగప్రసాద్, వ్యవసాయ శాఖలో ఏవో విద్యాకర్ రెడ్డి, ఎంఈవో ఆఫీస్ లో ఎంఈవో ఇర్రి వెంకట్ రెడ్డి,సిబిఐ బ్యాంకు ఎదురుగా బ్యాంకు మేనేజర్ శివశంకర్, టిజిబి బ్యాంక్ ఎదురుగా బ్యాంక్ మేనేజర్ గురుప్రీత్ సంగ్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ భారతిదేవి, ఎస్సీ గురుకులంలో నారేందర్, కేజీబీవీలో ప్రత్యేకాధికారి గీత, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద మండల అధ్యక్షుడు నూకల బాలరెడ్డి, మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహాత్మచారి, బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గందమల్ల నరేందర్,బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకుడు దొంతుల చంద్రమౌళి, టిడిపి ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర నాయకుడు అల్లాదుర్గు వెంకటేశ్వర్లు, ఆయా గ్రామపంచాయతిలలో స్పెషల్ అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- డీఏఓ రామారావు నాయక్**

*బచ్చన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు ఇస్తామని మండల అభివృద్ధి అధికారి (డీఏఓ) రామారావు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని సాల్వాపూర్ ను మోడల్ గ్రామం గా తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఇట్టి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందజేస్తామని ఇది ప్రభుత్వ నిరంతర ప్రక్రియేనని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ మార్చి నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చారన్నారు. 26 జనవరి రిపబ్లిక్ డే నీ పురస్కరించుకొని పథకాలను రాష్ట్రవ్యాప్తంగా అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలపై అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు (64), రేషన్ కార్డులు 128, ఆత్మీయ భరోసా కౌలు రైతులకు 12 వేలు చొప్పున (52), రైతు భరోసా 811 మంది రైతులకు,రూ.1,11,73,582 చొప్పున మోడల్ గ్రామంలో సంక్షేమ పథకాల ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ నాలుగు సంక్షేమ పథకాలు అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం చూపించడం జరిగింది. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇవ్వడం, ఉపాధి హామీలో నమోదై, కనీసం ఇరవై రోజులు పని చేసిన వారికి ఆత్మీయ భరోసా ఇవ్వడం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన వారికి అందజేయడం జరిగిందన్నారు. మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని ఈ 4 పథకాలు ఇస్తాం అని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో మల్లికార్జున్ , మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి, ఏపీఓ కృష్ణ , మాజీ సర్పంచ్ హరిబాబు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బిత్తిని వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతి గౌడ్, కాంగ్రెస్ , ప్రతిపక్ష పార్టీల నాయకులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*రఘునాథపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డి,జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల్లో నాలుగైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరైనా వారికీ రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా అమలు చేయాలనే ఉద్దేశంతో మండలంలోని కన్నాయపల్లి గ్రామాన్ని ఎంపిక చేయగా ఆదివారం ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి,జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి రైతు భరోసా పథకం కింద ఎంపికైన 526 మంది,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 20మంది, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి 60మంది, కొత్త రేషన్ కార్డుల పథకం కింద 56 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్వరలోనే ఎంపికైన లబ్ధిదారుల వద్దకు అధికారులు వచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు.ఎవరికైతే అర్హత ఉండి ఎంపిక కాలేదో వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.సంక్షేమ పథకాల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అన్నారు.ఇంకా ఎవరైనా అర్హత కల్గి పేరు రాని వారు ఎవరైనా ఉంటే ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ సెంటర్ వెళ్లి సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని తెలియజేసారు.మిగిలిన గ్రామాలకు సైతం తేదీల వారీగా అధికారులు కేటాయించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ మోసిన్,మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ చుంచు శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మసాన్ పల్లి లింగాజీ,మినుముల వెంకట్ రెడ్డి, మేకల నరేందర్,నామాల బుచ్చయ్య,జనగామ మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్,మండల నాయకులు కొలిపాక మల్లేష్, లోనే శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త*

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికవాదం, న్యాయం దేశ ప్రజలందరు పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు తుమ్మలపల్లి, సందీప్, కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, పెండెం లక్ష్మిరామానంద్, ఎలకంటి విజయ్, ములుకల వినోద, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందం నరేందర్, ఓర్సు అంజలి, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాసరావు, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజేష్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమణమూర్తి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జోనా, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ నరేష్, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌దాస్‌లతో పాటు పలు కార్యాలయాల్లో అధికారులు, పార్టీ కార్యాలయాల్లో అధ్యక్షులు జెండావిష్కరణ చేశారు. అదేవిధంగా పిసిసి సభ్యులు పెండెం రామానంద్ పట్టణంలోని పలు ఏరియాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు.

**చెన్నారావుపేటలో....**

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపిడివో శ్రీవాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.సరోజ, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఇ జోగానంద్, వ్యవసాయ శాఖలో ఏవో గోపాల్‌రెడ్డి, ఐకేపిలో ఏపీఎం ఈశ్వర్, కస్తూర్బా గురుకులంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ జ్యోతి, చెన్నారావుపేట సహకార సంఘంలో వైస్ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్ సొసైటిలో చైర్మన్ మురహరి రవి, సిద్దార్థ గురుకులంలో కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, జాగృతి విద్యానికేతన్‌లో ఈగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, బిజెపిలో అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్, బిఆర్‌ఎస్‌లో గ్రామ పార్టీ అద్యక్షులు సాంబయ్య, చెన్నారావుపేట కొసవాడలో బిఆర్‌ఎస్ యువజన నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డితో పాటు ఆటో హమాలి, తాపిమేస్త్రి యువజన సంఘాలు అలాగే గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

**దుగ్గొండిలో...**

మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సిఐ సాయిరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో రవిచంద్రారెడ్డి జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో డా.లెక్కల అరుందతి ఎగురవేశారు. ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం రాజ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. దుగ్గొండి ఎస్‌బిఐ బ్యాంకులో దాసునాయక్ ఎగురవేశారు. స్థానిక పశువైద్య కార్యాలయంలో డా.సోమశేఖర్ వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారి మాధవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.కిరణ్‌రాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయుడు ఎలగందుల రామస్వామి ఎగురవేశారు. గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ఓదెల మల్లయ్య జెండాను ఎగురవేశారే. తిమ్మంపేట హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ జెండాను ఎగురవేశారు. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. దుగ్గొండి బీసీ హాస్టల్‌లో రాకేష్ జెండాను ఎగురవేశారు. మండల విద్యాశాఖలో ఎంఇవో వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. గిర్నిబావి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటి చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, ఆదర్శవాణి పాఠశాలలో పాఠశాల చైర్మన్ నగబోయిన రవి జెండా ఆవిష్కరణలు చేశారు.

**నెక్కొండలో...**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెక్కొండ పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా పార్కు సెంటర్లో జాతీయ పథకాన్ని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డిరంజిత్‌రెడ్డి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో ప్రవీణ్, ఎస్ఐ మహేందర్, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఈ సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, యూతన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, రమేష్‌యాదవ్, వమ్మద్ అన్వర్, చెన్నకేశవులు, కుదురు జగన్, రామరపు రాము, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముంద్రబోయిన శ్రీకాంత్, ఈదునూరి ప్రభాకర్, దిలీప్, మెట్టు నరసింహారెడ్డి, పెద్దకాసు మల్లయ్య, కొత్తకొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పథకాన్ని ఎగుర వేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో ఎంపిడివో నర్సింహమూర్తి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వీ.గోవర్ధన్, మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణంలో ఏపీఎం సునిత, స్థానిక శాఖ గ్రంథాలయం ఆవరణంలో ఇంచార్జి లక్ష్మినారాయణ, నల్లబెల్లి మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్యదర్శి సట్ల రమేష్‌లు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో కుల సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో ఘనంగా త్రివర్ణ పథక పండుగను నిర్వహించుకున్నారు. మొత్తంగా మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రైవేటు రంగాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# నాలుగు పథకాలు అన్ని గ్రామాల్లో అమలు చేయాలి

*నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త*

నాలుగు పథకాలు అన్ని గ్రామాల్లో అమలు చేయాలని నర్సంపేట బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు పథకాలను కేవలం మండలానికి ఒక్క గ్రామంలో మాత్రమే ప్రారంభం చేస్తున్నాం అని ప్రకటించడం ప్రజలను మరోసారి మోసం చేయడమే అని విమర్శించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ సభలో పేర్లు చదివి వినిపించిన లబ్ధిదారులందరికి పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా పథకాలు అమలు చేయకుంటే ప్రజలందరిని చేరదీసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కొడారి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, తాల్లపెల్లి రాంప్రసాద్, బీరం మాధవరెడ్డి, వల్లాల కర్ణాకర్, అల్లి రవి, పెండ్యాల మునేందర్, పెండ్యాల బిక్షపతి, బూస రాజు, చుండు ప్రశాంత్, చేరాల గోవర్ధన్, చాంద్‌పాషా, జాఫర్, నూనె కుమారస్వామి, రాజీరెడ్డి, వీరన్న, జినుకుల విజేందర్ పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# కాంగ్రెస్ పార్టీలో నిర్మాణాత్మక చురుకైన నాయకుడు కౌన్సిలర్ సాంబయ్య

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి

*నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీలో నిర్మాణాత్మక చురుకైన నాయకుడు కౌన్సిలర్ వేముల సాంబయ్య అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ 22వ డివిజన్



కౌన్సిలర్‌గా, కాంగ్రెస్ పార్టీ లీడర్‌గా వేముల సాంబయ్యగౌడ్ ప్రజలకు సేవలు అందించి పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ పదవులకు వన్నె తెచ్చే విధంగా నిస్వార్థ సేవకుడిగా 22వ డివిజన్ ప్రజల అభినందనలు పొందడం టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో కౌన్సిలర్‌గా ఎన్నికై ఎన్నో ఒడిదొడుకులను ఎన్నుకొని డబ్బుల కొలమానం కాకుండా, తలవంపులు లేకుండా బాధ్యతగా పరితపించే వ్యక్తి , అందరికెల్ల ఆదర్శ ప్రాయుడిగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్, వేముల సాంగంగౌడ్, కొయ్యటి శ్రీనివాస్, కటారి ఉత్తమ్‌కుమార్, వేముల బిక్షపతి, పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్న గురిజాల వాసులు

*నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త*

ఖిల వరంగల్ కోటలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వరంగల్ కలెక్టర్ డా.సత్యశారదా దేవి చేతుల మీదుగా నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ బండారి శంకర్, అసిస్టెంట్ విద్యుత్ లైన్ మెన్ ఆర్ ప్రభాకర్ ఉత్తమ ఉద్యోగ అవార్డులు ఆదివారం అందుకున్నారు. పోలీస్ శాఖలో బండారి శంకర్‌కు సివిల్ కానిస్టేబుల్‌గా 2009 సంవత్సరంలో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం శంకర్ సంగెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు కొనసాగించారు. అదే గ్రామానికి చెందిన ఆరె ప్రభాకర్ కూడా 2019 నుండి విద్యుత్ శాఖలో రాయపర్తి మండలం కొత్తూరు హెడ్ క్వాటర్స్‌లో పనిచేస్తూ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా ఉత్తమ అఆర్డును అందుకున్నారు. శంకర్, ప్రభాకర్ తన విధి నిర్వహణలో ప్రజలకు ప్రభుత్వానికి నిజాయితీగా తనకు కేటాయించిన విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ ఎంప్లాయిస్‌గా నిలిచారు. దీంతో వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# స్వాతంత్ర్య మహా సాధనలో ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు అర్పించారు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**జిల్లాలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**
**పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం డా. బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవవందనం సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జనవరి 26, 1950న మన దేశం స్వతంత్ర, ప్రజాస్వామిక గణరాజ్యంగా మారిందని, కాబట్టి, గణతంత్ర దినోత్సవంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశానికి రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ సభ సభ్యుల కృషిని అభినందించారు. ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛా, సమానత్వం కల్పించిన గొప్ప రాజ్యాంగం మన రాజ్యాంగం అని, చాలా సంతోషమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మనదేశంలో అనేక మతాలు, భాషలు, సంస్కృతి సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. స్వాతంత్ర్య సాధనలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారిని స్మరించుకుంటూ, అభివృద్ధిలో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి మనం అందరం కృషి చేయాలని సూచించారు. మన రాష్ట్రం, దేశం ఎల్లప్పుడూ అభివృద్ధిలో ముందుకుసాగాలని ఆకాంక్షించారు. నాలుగు పథకాలు అమలకు శ్రీకారం:: పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించామని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ అనంతరం 21 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, భూపాలపల్లి మున్సిపాల్టీలో ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి జాబితాల్లో పేర్లు లేని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించామన్నారు. సంక్షేమ పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామసభల్లోను, ప్రజాపాలన సహాయ కేంద్రాల్లోను దరఖాస్తులు తీసుకుంటూ ప్రతి ధరఖాస్తును పోర్టల్లో నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆదివారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకాలు చిట్ట చివరి లబ్దిదారులకు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు కృషి చేస్తామని తెలిపారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం :: మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించిందని, ఇప్పటి వరకు జిల్లాలో 98 లక్షల 60 వేల మంది మహిళలు ప్రయాణించగా 50 కోట్ల 15 లక్షల 33 వేల రూపాయలు మహిళలకు ఆదా జరిగినట్లు వివరించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ :: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచారని, జిల్లాలో ఇప్పటి వరకు 1,741 మందికి వైద్య సేవలు అందించగా 6 కోట్ల 19 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఔషధి ద్వారా 92,818 మందికి, తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 96,870 మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, మహాదేవపూర్ లోని డయాలసిస్ కేంద్రాల ద్వారా 1,867 మందికి డయాలసిస్ సేవలు అందించామని పేర్కొన్నారు. ఆరోగ్య మహిళా పథకం క్రింద 200 క్యాంపులు నిర్వహించి 7,973 మందికి వైద్యసేవలు అందించామని తెలిపారు వ్యవసాయశాఖ:: జిల్లాలో 2 లక్షలు రుణం పొందిన 37,235 మంది రైతులకు 332 కోట్ల 23 లక్షల రూపాయలు రుణమాఫీ చేశామని తెలిపారు. రైతుభరోసా క్రింద యాసంగిలో 79,544 మంది రైతులకు 79 కోట్ల 15 లక్షలు చెల్లించామన్నారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ రైతుబీమా అమలు చేస్తున్నామని, జిల్లాలో 72,118 మంది రైతులకు రైతుబీమా చేశామని వారిలో మరణించిన 1,363 మంది రైతు కుటుంబాలకు రైతుబీమా ద్వారా 68 కోట్ల 15 లక్షలు ఆర్థికసాయాన్ని అందించామని అన్నారు. 12 రైతువేదికల్లో ప్రతి మంగళవారం రైతునేస్తం కార్యక్రమాలు నిర్వహిస్తూ పంటలసాగుపై రైతులకు అవగాహన రైతులకు కల్పిస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి :: వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 42,444 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయని, 200 లోపు విద్యుత్తు వినియోగిస్తున్న 54,131 మంది వినియోగదారులకు 12 కోట్ల 88 లక్షలు ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం :: మహాలక్ష్మి పథకం పేద కుటుంబాలకు వరమని, ఈ పథకం ద్వారా 67,432 మంది లబ్దిదారులకు 500 లకే గ్యాస్ ఇస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 1,92, 057 సిలెండర్లు సరఫరా చేసి 5 కోట్ల 33 లక్షలు సబ్సిడి చెల్లించామన్నారు. పౌర సరఫరాల శాఖ : జిల్లాలోని 277 రేషన్ దుకాణాల ద్వారా 1,23,453 కార్డుదారులకు 2,244 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేశామని తెలిపారు. 62 సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు ప్రతి నెలా 992 క్వింటాళ్లు, 479 పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 452 క్వింటాళ్లు, 644 అంగన్వాడీ కేంద్రాలకు 250 క్వింటాళ్లు ఫోర్టిఫైడ్ సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. 205 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుతో 23, 548 మంది రైతుల నుండి 1 లక్ష 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 202 కోట్లు చెల్లించామని, సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. కామన్ డైట్ అమలు :: విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు కల్పనను గుర్తించిన ప్రభుత్వం, విద్యార్థుల కోసం చేస్తున్న ఖర్చు భవిష్యత్తు తరాల నిర్మాణానికి పెడుతున్న పెట్టుబడిగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారని, అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఒకే రకమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారన్నారు. దీంతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో కామన్ మెనూ అమలు ప్రారంభించుకున్నామని తెలిపారు. మహిళా శక్తి :: మహిళల ఆర్థిక స్వావలంభనకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు వ్యాపారాలు నిర్వహణకు అవకాశం కల్పించామని తెలిపారు. ఐదు మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు 10 లక్షల విలువ గల ఫిష్ ఫుడ్ ట్రక్ మంజూరు చేశామన్నారు. జిల్లా మహిళా సమాఖ్యలో 85,113 మంది, 364 గ్రామ సంఘాలలో 8,073 మంది నమోదై ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా: : 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధిహామి పథకం పనులు చేసిన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి 12 వేలు అందించేందుకు గ్రామసభలు నిర్వహించి అర్హుల ఎంపిక చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, ఎస్పి కిరణ్ ఖరే, ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేశారు. వివిధ శకటాలు, విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.



# ఘనంగా76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

***టేకుమట్ల జనవరి 26 ప్రభాతవార్త :***
ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి మహోన్నతమైన విలువ ఉందని, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని, అలాంటి మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన ప్రపంచ మేధావి, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతజాతి యావత్తు రుణపడి ఉందని టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి ఆదివారం అన్నారు. భారత 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పనస అనిత, టేకుమట్ల పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ దాసరి సుధాకర్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్, స్థానిక వెటర్నరీ హాస్పిటల్ లో డాక్టర్ దాసరి శంకర్, ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, ఆయా రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ జిల్లా నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

## క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే..



**భూపాలపల్లి రూరల్, జనవరి 26, ప్రభాతవార్త:** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్క రణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి గారితో కలిసి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఐఎన్టియుసి కార్యాలయం మరియు అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కూడా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**..ప్రజలు హర్షించేలా పోలీస్ విధులు నిర్వహించాలి..**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పి కిరణ్ ఖరే జిల్లా పోలీసు కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ..రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో దేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని, ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం అని ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించిందని, ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమనం సాధించామన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరునికి చేరేలా చేయడం అందరి సమిష్టి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సమకూర్చడానికి మనవంతు పాత్ర పోషించాలని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అంకిత భావం తో భాద్యతగా ఉంటూ జిల్లా ప్రజలు హర్షించేల పోలీస్ విధులు నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరు తమ పనినీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హానా, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు..

**భూపాలపల్లి రూరల్, జనవరి 26, ప్రభాతవార్త:** జవహర్ నగర్ కాలనీ యూత్ అధ్యక్షుడు చల్లగురుగుల సురేష్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కు ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో జవహర్ నగర్ కాలనీ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## రోగులపై ఆసుపత్రి సిబ్బంది దాడి

**-ఇదేమిటని ప్రశ్నించిన జర్నలిస్టులపై దాడికి యత్నం**

**-రోగి కుటుంబ సభ్యులపై దాడి**

*మహబూబాబాద్,జనవరి26,(ప్రభాతవార్త):*

మానుకోట జిల్లాకేంద్రంలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులపై ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ దురుసుగా ప్రవర్తించి దాడికి యత్నించారు. పెషంట్‌లు, పెషంట్ బంధువులు గగ్గోలు పెడుతూ రోడ్డుపైకి రాగా అదే దారిలో వెళ్తున్న జర్నలిస్టులు గమనించి ఆసుపత్రి లోపలికి వెళ్లి విషయాన్ని సేకరించాడానికి వెళ్లగా సిబ్బంది, డాక్టర్ జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించారు. వివరాల్లోకి వెళితే చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మాలోతు లక్ష్మి జ్వరం వచ్చిందని ఆదివారం ఉదయం ఆసుపత్రికి వెళ్లగా డాక్టర్ సూచన మేరకు సిబ్బంది సెలైన్ బాటిల్ ఎక్కించె నిమిత్తం పెషంట్ చేతికి నిడిల్‌ను రెండుసార్లు గుచ్చడంతో పెషంట్ బాధపడుతుండగా పక్కనే ఉన్న బంధువులు సీనియర్ కాంపౌండర్‌తో నిడిల్ పెట్టమని ప్రాదేయపడగా కాంపౌండర్ దురుసుగా ప్రవర్తించి ఇలానే పెడుతామంటూ వారిపై దౌర్జన్యం చేయగా పెషంట్ బయటకు వస్తున్న క్రమంలో ఆసుపత్రి సిబ్బంది పెషంట్, పెషంట్ బంధువులపై దాడికి యత్నించారు. వారు రోడ్డుపైకి వచ్చి ఎడుస్తుండగా దారిలో వెళ్తున్న జర్నలిస్టులు ఇదేంటని వివరాలు సేకరించడానికి డాక్టర్ వద్దకు వెళ్లగా డాక్టర్ మరింత దురుసుగా ప్రవర్తిస్తూ ఏం రాసుకుంటారో రాసుకోండి నన్ను మీరు ఏం చేయలేరంటు అనైతిక పదజాలాన్ని ఉపయోగించి ఒక డాక్టర్‌లాగా ప్రవర్తించకుండా వీదిరౌడిలో ప్రవర్తించాడు. మరోసారి పెషంట్‌లను లోపలికి పిలిచి మిమ్మల్ని చంపేస్తామంటూ బేదిరింపులకు పాల్పడ్డాడు. వీడియో తీయడానికి వెళ్లి రిపోర్టర్ సెల్‌ఫోన్‌ను లాక్కొనే ప్రయత్నం చేశారు. (సత్యసాయి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో అనుమతులకు మించి వైద్యం రేపటి సంచికలో)




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-ఉత్తమ అవార్డుల పంపిణీ**

**-ఆకట్టుకున్న నృత్యాలు**

*మహబూబాబాద్,జనవరి26,(ప్రభాతవార్త):*


మహబూబాబాద్ జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లాకేంద్రంలోని స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌తో కలసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే 1950జనవరి26న గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటిల్లో భాగంగా నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5లక్షల నుండి 10లక్షల వరకు ఉచిత వైద్య పరిమితిని పెంచిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా 19విభాగాల్లో 134రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సత్వర వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో 1216పాఠశాలల్లో ఒక లక్షా 180మంది విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 41685మంది విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగిందని, 47,453మంది విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను పంపిణీ చేశామన్నారు. దీని ద్వారా స్వయం సహాయక బృందాలు రూ.43,61,700/- లబ్ధి పొందినట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు విడతల్లో 63,737మంది రైతులకు 564.34కోట్లు రుణమాఫి చేసినట్లు తెలిపారు. రైతుభీమా కింద 445మంది రైతులకు ఈ పథకం ద్వారా 22.25కోట్లు వారి నామిని బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో 8వేల ఏకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు జరుగుతుందన్నారు. జిల్లాలో 560ఎకరాల్లో పంటమార్పిడి చేసుకొని ఆయిల్‌ఫామ్ సాగుద్వారా రైతులకు ఎకరానికి రూ.లక్ష ఆదాయం పొందుతున్నారన్నారు. పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడానికి నిత్యవసర సరుకులను 558రేషన్ దుకాణాల ద్వారా 2,23,562ఆహార భద్రత కార్డుదారులకు, 16,796అంత్యోదయ కార్డుదారులకు 2అన్నపూర్ణ కార్డుదారులకు 4518టన్నుల బియాన్ని కేటాయించినట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం రైతుకు మద్దతు ధర కల్పించి 238కొనుగోలు కేంద్రాల ద్వారా 1,55,000టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 321కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. రైతుల నుండి సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి రూ.500/- బోనస్‌తో 22కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.12వేల చొప్పున భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లో కోళ్ల పెంపకం, 3మిల్క్ పార్లర్‌లు, 24మీసేవా కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. 5059స్వయం సహాయక సంఘాలకు రూ.453కోట్లు బ్యాంకు రుణాల ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. చేయూత పెన్షన్‌ల క్రింద 1,07,920మందికి ప్రతి నెల రూ.27కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2,56,000మంది కూలీలకు జాబ్‌కార్డులు జారీ చేయడం జరిగిందని, 461గ్రామ పంచాయతీల్లో 49లక్షల మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3500గృహాలు మంజూరు చేయుటకు ప్రతి గృహానికి రూ.5లక్షలు విడతల వారిగా సబ్సిడితో విడుదల చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 2440మంది లబ్ధిదారులకు 25కోట్లు మంజూరి అయినట్లు తెలిపారు. నీటిపారుదల అభివృద్ధికి 18మండలాల్లో 1590చెరవులు ఉన్నాయని వీటి ద్వారా 95,460ఎకరాల ఆయకట్టు సాగులో ఉందని తెలిపారు. గుడుంబా నిర్మూలన పునరావస పథకం ద్వారా 274మందికి పునరావాసం కింద రూ.2లక్షల చొప్పున 5.48కోట్లు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. గీత కార్మికులకు ఇప్పటి వరకు 109మంది లబ్ధిదారులకు 2కోట్ల85లక్షల 30వేలు అందించడం జరిగిందన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో 12,329అటవీ హక్కు పత్రాలు జారీ చేయడం జరిగిందని, హరితహారం పథకంలో 47లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్‌శాఖ ద్వారా గుడుంబా, నల్లబెల్లం, గంజాయిసాగు రవాణా జరుగకుండా నియంత్రణ చేయడం జరిగిందని, షీటీం ద్వారా పాఠశాలలు, కళాశాలల ద్వారా విద్యార్థినిలు, మహిళలపై జరిగే ఆకృత్యాలు నివారించడానికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో జిల్లాను అగ్రస్థానంలో ఉండే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. జిల్లాలో ఆయా శాఖల్లో ఉత్తంగా విధులు నిర్వహించిన 111మందికి జిల్లా కలెక్టర్, ఎస్పిలు ఉత్తమ అవార్డులు అందజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పొ, కె.వీరబ్రహ్మాచారి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఆర్డివో కృష్ణవేణి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి విజయనిర్మల, విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఆయాశాఖల జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.











## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*కురవి,జనవరి26,(ప్రభాతవార్త):*

కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొత్తూరు సి గ్రామంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో వారు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రారంభించారు. కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధరణ చేసి ప్రతిపక్షాలు ఓర్వలేక అసత్యాలను ప్రచారం చేస్తున్నారని టిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ, రైతు భరోసా పథకాలను లబ్ధిదారులకు అందజేశామన్నారు. అదే విధంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయ శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, కాలం రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, దడిగల శరత్, రవీందర్ రెడ్డి, బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, జనార్ధన్‌రెడ్డి, సుకేందర్‌రెడ్డి, ఆనందం, నాగరాజు, లచ్చయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు ఇవ్వడమే కాంగ్రెస్ లక్ష్యం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,జనవరి26,(ప్రభాతవార్త):*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని నామలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామి మేరకు నేడు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల మంజూరు పథకాలను లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహశీల్దారు బి.విజయ, ఎంపిడివో ఆఫీస్ సూపరింటెండెంట్ దైవదీనం, ఏవో రాంజి, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్‌నాయక్, సుధాకర్‌రెడ్డి, ఎపివో నరేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర్య దినోత్సవం

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని ప్రభుత్వ,ప్రవేట్ సంస్థల్లో గణతంత్ర్య దినొత్సవంను పురష్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసి



గణతంత్ర్య దినొత్సవ వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు.కాగ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోడిచింతల రాజు,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బాలరాజు, పోలీస్‌స్టేషన్లో ఎస్సై చిర్ర రమేష్‌బాబు,విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ రాందాసు,నెల్లికుదురు పిఏసిఎస్‌లో చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు,కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత,ప్రభుత్వ అస్పత్రిలో డా.శారద,అయా పాఠశాలల్లో పాఠశాలల ఎచ్ఎంలు జెండాలను అవిష్కరించారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

### హేమ్లాతండాలో ప్రభుత్వ పథకాలు ప్రారంభం

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం ముందుకు పోతుందని మండల ప్రత్యేక అధికారి మరియన్న,తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిడిఓ బాలరాజు అన్నారు.ఆదివారం మండలంలోని



హేమ్లా తండాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్రీన్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇళ్ళు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతన రేషన్‌కార్డుల పంపిణీ నాలుగు సంక్షేమపథకాలను లాంఛనంగా ప్రారంభించడాన్ని ప్రధర్శించిన అనంతరం అదే వేదికపై అనాలుగు సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్దిదారుల జాబితాను చదువుతూ లబ్దిదారులకు సంబంధిత మంజూరి పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ పద్మ,ఏఓ యాస్మీన్,డిటి తరంగిణి,అర్ఐ పాష,పంచాయతీ కార్యదర్శులు పులి చందన,దేవరశెట్టి శరత్, కోమటి గణేష్,జె ఉమేష్,కళ్యాణ్,వెంకటేష్,సంక్షేమ పథకాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

మండలంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న చిర్ర రమేష్‌బాబు ఉత్తమ అధికారిగా ఎంపికైయ్యారు.ఆదివారం గణతంత్ర్య దినొత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌సింగ్ కుమార్,ఎస్పీ,ఎమ్మెల్యే డా.మురళినాయక్,ఎంపి బలరాం నాయక్ సమక్షంలో ప్రభుత్వ విఫ్ డా.రామచంద్రునాయక్ చేతుల మీదుగా అందుకున్నారు.ఉత్తమ అధికారిగా ఎంపికావడం పట్ల మండల ప్రజలు ఎస్సైని అభినందిస్తున్నారు.



## పారిశుద్ధ్య కార్మీకులకు పాఠశాలచే సన్మానం

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర్య దినొత్సవంను పురష్కరించుకుని మండలంలోని శ్రీరామగిరి యుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో గ్రామ పారిశుద్ధ్య కార్మీకులు



వెంకట్రాం నర్సయ్య, పరుశరాములు ,బిక్షపతి,నాగయ్య ,కొంరయ్య, వెంకన్నలను శాలువాలతో సన్మానించడంతోపాటు యూనిఫాంను పాఠశాల ఎచ్ఎం బొమ్మరాతి సాయిలు చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విలియమ్స్,భాగ్యమ్మ,పి యాదగిరి ,కవిత,శ్రీనివాస్‌రెడ్డి,నర్సింహారెడ్డి,మాధురిలతోపాటు గ్రామస్థులు కళాధర్ రాజు,అశోక్,బిక్షం,కృష్ణ,శ్రీను,మాధరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డి స్వాగతం పలికిన నాయకులు

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు,మానుకోట జిల్లా ముద్దుబిడ్డ,కేసముద్రం మండల వాసి వేం నరేందర్‌రెడ్డికి స్దానిక కాంగ్రేస్



నాయకులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు.ఆదివారం కేసముద్రం మండలంలోని ఓ గ్రామంలో గణతంత్ర్య దినొత్సవంను పురష్కరించుకుని ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమపథకాలు ఇందిరమ్మ ఇళ్ళు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతన రేషన్‌కార్డుల కార్యక్రమం ప్రారంభంనకు వెళ్తున్న క్రమంలో నెల్లికుదురు మండలం రామకృష్ణ క్రాస్‌రోడ్డు మీదుగా కేసముద్రం వెళ్తున్న సమయాన స్దానిక నాయకులు మర్యాధ పూర్వకంగా కలుసుకుని ఘనంగా స్వాగతం ఫలికారు.ఈ కార్యక్రమంలో స్దానిక నాయకులు ఎదెళ్ళ యాదవరెడ్డి,ఎచ్ వెంకటేశ్వర్లు,గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌లతోపాటు పెరుమాండ్ల తిలక్,జగన్, బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,పిట్టల మురళిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సహకారం చేయడం అభినందనీయం

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని వావివాల ఎంపియుపిఎస్ పాఠశాలలో గణతంత్ర్య దినొత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలపోటిల్లో విజేతలైన విద్యార్థులకు గ్రామానికి చెందిన పిఎంపి వాంకుడోత్ మజిన్ రూ.3వేల విలువైన బహుమతులు అందచేసి పాఠశాలకు సహకరించడం అభినందనీయమని ఎచ్ఎం అడప కరుణాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల వైస్ చైర్మెన్ యాకమ్మ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఉపాద్యాయులు చంద్రశేఖర్,కస్నూల్ వరా,సంతోష్, నవీన్,రజినీ, ప్రవీణ్ కుమార్ విద్యార్దుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## జర్నలిస్టుల సంక్షేమాని ప్రభుత్వం కృషి : వేం

నెల్లికుదురు,జనవరి 26, ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలంగాణ ప్రభుత్వ సలహదారులు వేం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం నెల్లికుదురు మండలం రామకృష్ణ క్రాస్‌రోడ్డు మీదుగా కేసముద్రం వెళ్తున్న క్రమంలో పలువురు జర్నలిస్టులు మర్యాధ పూర్వకంగా కలుసుకుని ప్రజాక్షేత్రంలో ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారదిగా విదులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్దలాలను ఇవ్వాలనే విషయాన్ని గుర్తుచేసిన నేపద్యంలో స్పందించిన వేం నరేందర్‌రెడ్డి జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్దలాలకు సంబంధించిన విషయంలో తెలంగాణ ప్రభుత్వం సుముకుంగానే ఉందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొల్లపల్లి విజయ్‌బాబు, మద్ది వెంకటేశ్వర్లు,బొడ్డు అశోక్,మస్కపురి కుమారస్వామి,సుధాకర్,మల్యాల నర్సయ్య,ఎచ్ మహేందర్,బైరు శ్రీనివాస్,పంజాల వాసుదేవ్,ప్రసాద్ ,జగన్,యాకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సంక్షేమ పథకాలు ప్రారంభం : ఎమ్మెల్యే

చిన్నగూడూరు,జనవరి26,ప్రభాతవార్త

మండలంలోని తుమ్మలచెరువు తండాలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్



ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ పాల్గొని ప్రజాపాలన సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారి, ఇందిరమ్మ భరోసా పథకాలను లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భీమ్లా, తొర్రూరు ఆర్డివో గణేష్, తహశీల్దారు మహబూబ్‌అలీ, గ్రామపంచాయతి అధికారి రోజ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిన్నగూడూరు,జనవరి26,ప్రభాతవార్త

చిన్నగూడూరు మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రామారావు, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మహబూబ్‌అలీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఝూన్సీ, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లలు, మార్చిఫస్ట్ ద్వారా గ్రామం మొత్తం తిరుగుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావులను స్మరించుకుంటు నినాదాలు చేశారు. అనంతరం వారివారి పాఠశాలల్లో జాతీయ జెండాలను పాఠశాలల ప్రధానోపాద్యాయులు ఆవిష్కరించారు. చిన్నారులు స్వతంత్ర్య సమరయోధుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు.



# గ్రామగ్రామాన గణతంత్ర దినోత్సవ సందడి

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందడి గ్రామగ్రామాన కొనసాగింది. జాతీయ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జనగణమన ఆలపించారు. స్వాతంత్ర్య పోరాట



యోధులను తలచుకుంటూ సెల్యూట్ చేసారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలతో పాటు పలు చోట్ల పతాకావిష్కరణలు చేపట్టారు. స్థానిక తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ స్వేత, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ లింగారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ అబ్దుల్‌మాలిక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరస్వామి, గ్రామపంచాయతి కార్యాలయంలో కార్యదర్శి అశోక్, ఐసిడిఎస్‌లో సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, సబ్‌ట్రెజరీలో ఎస్టీఓ రఫీ, ఎంజెబిలో ఎస్ఓ రాధిక, పిఆర్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డిఇ రాంబాబు జాతీయ జెండాలు ఎగురవేయగా రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, ప్రైవేట్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో పలు చోట్ల జాతీయ పతాకాలను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. పట్టణ ప్రధాన వీధుల్లో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలు ఆకట్టుకున్నాయి.

# అర్హులకు లబ్ధి కలిగించడమే ప్రభుత్వ లక్ష్యం

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాలకు చెందిన అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని గూడూరు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు ఆత్మీయ భరోసా, రైతు భరోసా



పథకాలకు సంబంధించి రేషన్ కార్డుల జారీకి సంబంధించి లబ్దిదారుల ఎంపిక కొరకు గ్రామాలల్లో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, సదరు పథకాల అమలును ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలలో భాగంగానే నాలుగు పథకాలను పారదర్శకంగా అమలు చేయడం జరుగుతున్నదన్నారు. దీనిని ఓర్వలేని ప్రతిపక్షాలు రేవంత్ ప్రభుత్వంపై బురదజల్లే చవకబారు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని అన్నారు. రైతులకు, రైతుకూలీలకు, బడుగు వర్గాల వారికి అండగా నిలిచేది కాంగ్రెస్‌పార్టీ మాత్రమే అన్నారు. రాజకీయపార్టీలకు అతీతంగా పథకాలను అందించడం జరుగుతున్నదన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, అయిలబోయిన సమ్మక్క, ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, పెసరి శివ, ఎం అమరేందర్‌రెడ్డి, శివకృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు చోట్ల విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. పండుగ వాతావరణంలో జరుపుకున్న గణతంత్ర వేడుకల్లో ఇవి ప్రత్యేకతగా



నిలిచాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వేషధారణలను ప్రదర్శించేందుకు పోటీ పడ్డారు. జాతీయ పండుగల సందర్భంగా విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం ఆనవాయితి. ఈ క్రమంలో ఆదివారం గూడూరులో నిర్వహించిన ర్యాలిల్లో వివిధ జాతీయ నాయకుల వేషధారణల్లో చిన్నారులు ప్రత్యక్షమై తమ ప్రత్యేకతను చాటుకున్నారు. పాఠశాలల ప్రాంగణాల్లో కూడా విద్యార్థులు వివిధ కార్యక్రమాలతో సందడి చేసారు. పాటలు, నృత్యాలు, ఉపన్యాసాల వంటి కళలతో అలరించారు. చిన్నారులు భరతమాత, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్, వల్లభాయిపటేల్ తదితరుల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.

# అటు గుడికి...ఇటు బడికి

## సమ్మయ్యగౌడ్ వితరణ

*కేసముద్రం, జనవరి 26, ప్రభాతవార్త*

కేసముద్రంకు చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గోపా డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ తన ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం గుడికి, బడికి తన విరాళాలను అందజేసాడు. మండలంలోని ఇంటికన్నె గ్రామంలో అక్కడి గౌడ సామాజికవర్గ కుటుంబాల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన కాటమయ్య గుడి పనుల కొరకు తన వంతు సాయంగా సమ్మయ్యగౌడ్ రూ.50వేలు నిర్వాహకులకు అందజేసారు. అదేవిధంగా మండలంలోని కల్వల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు అందించే బహుమతుల కొరకు సమ్మయ్యగౌడ్ రూ.20వేలు తన వంతుగా అందజేసారు. అంతేకాకుండా



వచ్చే వార్షిక పరీక్షల్లో ఎస్ఎస్‌సి విద్యార్థులు 10జిపిఎ సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.10వేలు బహుమతిగా అందజే స్తానని కూడా ఆయన విద్యార్థులు చప్పట్ల మధ్య ప్రకటించి అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సమ్మయ్యగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డితో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీహనుమాన్‌తండాలో పథకాలు ప్రారంభం

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని శ్రీహనుమాన్‌తండా గ్రామపంచాయతి పరిధిలో ఆదివారం ప్రభుత్వ పథకాలను అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీకి సంబంధించి లబ్దిదారుల ఎంపికకు గ్రామ సభల ద్వారా కసరత్తు చేసిన అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండలంలో ఈ నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించేందుకు శ్రీహనుమాన్‌తండాను ఎంపిక చేసారు. తండాలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసారు. ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌ల చేతుల మీదుగా ఈ పథకాల ప్రారంభం చేపడతారని మొదట ప్రచారం జరగినప్పటికీ వారిద్దరు ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో అధికారులే ఆ పని కానిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిడిఓ వీరస్వామి, తహసిల్దార్ స్వేత, ఎంపిఓ సత్యనారాయణ, ఎఓ అబ్దుల్ మాలిక్, డిటి కోమల పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులకు ప్రశంసాపత్రాలు

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిఐ భిక్షపతితో పాటు మరో ఇద్దరు ఉత్తమ విధినిర్వహణ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డిప్యూటీ కమీషనర్ అంజన్‌రావు చేతుల మీదుగా ఆదివారం వీరు ఈ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఒకే స్టేషన్ నుండి ముగ్గురు ప్రశంసాపత్రాలు అందుకోవడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ప్రశంసాపత్రాలు అందుకున్నవారిలో సిఐతో పాటు హెచ్‌సి బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్ ఉన్నారు. గుడుంబా నిర్మూలన కొరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని దాడులు నిర్వహిస్తున్న క్రమంలో ఉన్నతాధికారులు వీరిని అవార్డుల ప్రధానానికి ఎంపిక చేసారు.







# గంగారం లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

*గంగారం జనవరి 26ప్రభాతవా ర్త*

గంగారం మండలం లో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ,ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం



వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, తహసీల్దార్ కార్యాలయ ంలో,తహసీల్దార్,సత్యనారాయణ, ఎంపిడిఓ కార్యాలయంలో ,ఎంపిడిఓ, అప్పారావు,పోలిష్ స్టేషన్లో, ఎస్ ఐ, రవికుమార్,అటవీశాఖ కార్యాలయంలో,అటవీ అధికారి,శ్రీనివాసన్,పలు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ,అధ్యక్షుడు, జాడి వెంకటేశ్వర్లు, జెండావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో,ఉద్యోగస్తులు,మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రశంసా పత్రం అందుకున్న గంగారం ఎస్ ఐ రవికుమార్

*గంగారం జనవరి 26ప్రభాతవా ర్త*



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా లో జరిగిన గణతంత్రదినోత్సవం సందర్బంగా ,ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్,కలెక్టర్ అద్వైత్ కుమార్,చేతుల మీదగా గంగారం ఎస్ ఐ రవికుమార్,బెస్ట్ ప్రశంసా పత్రం అందుకున్నాడు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కొత్తగూడ జనవరి 26 ప్రభాతవార్త*

గణతంత్ర 76 వ దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తాసిల్దార్ రమాదేవి ఎగురు వేశారు. అంతేకాకుండా పలు ప్రభుత్వ కార్యాలయంలో ఆయ శాఖ సంబంధించిన అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శివకుమార్, ఏ టి డబ్ల్యూ ప్రభాకర్, గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాలలో రవీందర్ రెడ్డి, గిరిజన స్పోర్ట్స్ ప్రధానోపాధ్యాయులు సారయ్య, పోలీస్ స్టేషన్ లో కుషకుమార్, మండల పరిషత్ కార్యాలయంలో రవీంద్ర ప్రసాద్, విద్యుత్ శాఖ లో సురేష్ , జలన్ వైసీ యూత్ అధ్యక్షులు మల్లెల రణధీర్, ఎంపీ యుపిఎస్ పాఠశాలలో లలిత, పశువైద్యశాలలో శ్రీకాంత్, జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.



## ఇందిరమ్మ రాజ్యం లో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుంది

**లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ**

**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**గణపురం /భూపాలపల్లి రూరల్,ప్రభాతవార్త:**

ఇందిరమ్మ రాజ్యం లో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం గణపురం మండలం బుర్రకాయలగూడెం, భూపాలపల్లి మండలంలోని రాంపూర్ గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు వంటి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12 వేలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామని అన్నారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మాణానికి దశలు వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని సూచించారు. అందరికి సంక్షేమ పథకాలు అమలు చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని క్యాబినెట్ నిరంతరం కృషితో సంక్షే మ పథకాలు చివరి వ్యక్తి వరకు చేరే విధముగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. 16 నుండి 20వ తేదీ వరకు జరిగిన క్షేత్రస్థాయి విచారణ, తదుపరి 21 నుండి 24 వరకు జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేని వ్యక్తులు నుండి దరకాస్తులు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలు మంజూరు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లుతో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతుందని ప్రభుత్వం అర్హులైన ప్రజలకు 5 లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు భూమి లేని వ్యవసాయ కూలీలకి 12 వేలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను 202324 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు పూర్తి చేసిన భూమి లేని కుటుంబాలు అర్హులని తెలిపారు. ఈ నాలుగు పథకాలకు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. బుర్రకాయల గూడెం ఇందిరమ్మ ఇండ్లు114 మందికి, రైతుభరోసా 470 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 48 మందికి, 32 మందికి రేషన్ కార్డులు మంజూరు అయి నలబ్ధిదారులకు మంజూరు ప్రతులు అందచేశారు.ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహసిల్దారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ , గరం పురం పిఏసీఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి పొంగులేటి పర్యటనలో ఉద్రిక్తత

**కాంగ్రెస్-బీఆర్ఎస్ నాయకుల నినాదాలు -వాగ్వాదం**

**ఎస్ఐ, కానిస్టేబుల్‌కు గాయాలు .. పోలీసుల లాఠీఛార్జ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**





జనగామ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన సభదగ్గర ఉద్రిక్తత చోటుచేసుకోగా పోలీసుల లాఠీఛార్జ్ చేసిన సంఘటన ఆదివారం నెలకొంది. జనగామ మండలం ఎర్రకుంటతండాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటిస్తున్న సందర్భంగా సభ ఏర్పాటు చేశారు. కాగా, సభ వద్దకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రావడంతో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, సభకు రాకుండా అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టుచేశారని, వారిని సభకు అనుమతించాలని డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి కోరారు. కాగా, ఈ క్రమంలో సభలోని కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్.. పల్లా గోబ్యాక్ అంటూ నినాదాలు చేయగా కొద్దిసేపు ఇరువర్గాల మధ్య వాగ్వాదాలు నెలకొన్నాయి. కాంగ్రెస్ కార్యకర్తలకు పోటీగా జై పల్లా అంటూ పోటాపోటీగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలుచేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం నెలకొనడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొడుతూ నచ్చచెప్పే ప్రయ్నతం చేసినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోగా, కుర్చీలుపైకి విసిరివేయడంతోపాటు ఎస్ఐ రాజేష్‌కుమార్‌తోపాటు మరో కానిస్టేబుల్‌కు గాయాలు కాగా పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈక్రమంలోనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గోబ్యాక్ అంటూ నినాదాలు చేయడంపట్ల ఈసంఘటనతో ఎమ్మెల్యే పల్లాను డీసీపీ రాజమహేంద్రనాయక్ తన వాహనంలో తీసుకుని వెళ్లిపోగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎర్రకుంటతండా కార్యక్రమం రద్దుచేసుకుని హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అనంతరం జనగామ ఆర్డీవో ఆధ్వర్యంలో సభను నిర్వహించారు.

## సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందిస్తాము

**దోసుకోవడం,దాసుకోవడం మాకు రాదు,**

**మాది ప్రజాప్రభుతము.**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**హసన్‌పర్తి, జనవరి 26, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుతం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందిస్తామని గృహనిర్మాణ,సమాచార,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలనలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానీ ప్రారంభిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ప్రజలను పూర్తిగా మరిచిపోయి పాలన మర్చిపోయి కేవలం వాళ్ళు స్వతహాగా డబ్బు సంపాదించేటువంటి కార్యక్రమమే గత ప్రభుత్వం పెట్టిందన్నారు. గ్రామాల్లో ఒక రేషన్ కార్డు కావాలా ఒక ఇల్లు కావాలా అని ఎప్పుడుకూడా ప్రజల దగ్గరికి వచ్చిన పాపాన పోలేదు అన్నారు. సోనియా గాంధీ గారు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గారు ఎలక్షన్ల ముందు మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఏవైతే హామీలు ఇచ్చి ఆరు పథకాలు మేము అమలు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా ఇవి కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఒక సమావేశ ఏర్పాటు చేసి ఈ నాలుగు పథకాలను ఏ విధంగా అమలు చేయాలి అని ఒక లక్ష్యం పెట్టుకుని,దశాదిశా నిర్దేశం చేసి మీ గ్రామాల్లోకి కొంత మందిని పంపించి ఇందిరమ్మ కమిటీ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును కూడా ఈరోజు ఎంపిక చేసి అందరికీ ఈ పథకాలు అందే విధంగ చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పాడు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడమే నా లక్ష్యం అని గత ప్రభుత్వం,పది




సంవత్సరాలు, ఏమి చేయని ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డక, సంవత్సర కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉంటే చూసుకొని ఓర్చుకోలేక టిఆర్ఎస్ బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారాణి ఆగ్రహం వ్యక్తం చేశాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించారు. ఎమ్మెల్యేల సిఫారసు మేరకు దళిత, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా ఇంక కొన్ని ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలు చేసిన అప్పులకు వడ్డీకి చెల్లిస్తూ, ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి రెండు రోజుల్లోనే నా ఆడపిల్లలకి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే కార్యక్రమం తో పాటు, ఇంకా 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ ,వరి పండించే రైతుల కోసం పండించిన రైతన్నలకి 500 రూపాయలు బోనస్ తొ పాటు మద్దతు 2320 రూపాయలు, అలాగే రైతులు పండించిన ప్రతి గింజని కొంటుందని గుర్తు చేశాడు. మన రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్టు రైతు డిక్లరేషన్ లో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సుమారు 21 వేల కోట్ల రూపాయలు 25వేల 600 మంది రైతులకు ఇచ్చిన ప్రభుత్వం మాదే నాని తెలిపాడు.గత ప్రభుత్వం అప్పులు చేస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెడితే,దానికి భిన్నంగా మన ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టాలు తెలిసిన మన ఇందిరమ్మ ప్రభుత్వం రైతన్నల కష్టాలు, ఆడబిడ్డల కష్టాలు తెలిసిన ప్రభుత్వంగా ఒక్కొక్కటిగా హామీల నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు.పేదవాడికి గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిని అద్భుతాలు కాగితాల మీద, టీవీలు మీద చూపించి మాయమాటలతో రెండు సార్లు గద్దెనేకెనన్నారు. దానికి భిన్నంగా ఈనాడు మన ఇందిరమ్మ ప్రభుత్వం, పేదవాడికి ఈరోజు ఏవైతే నాలుగు కార్యక్రమాలు 45 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని తెలిసినా ఇచ్చిన మాటను తప్పకుండా ఈ కార్యక్రమాలలో ఇప్పుడు మొదలుపెట్టాం ఇది నిరంతరం ప్రక్రియ ఎవరో ఆ ధైర్య పడొద్దు ప్రతిపక్షాలనని మాటలను మోసపోవద్దు అన్నారు.

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఒక దమ్మున ముఖ్యమంత్రి చేతిలో ఉంది, కాబట్టి ప్రజలకు మేలు చేసే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని,అవకాశ్వాదులు చెప్పే మాటలు నమ్మవద్దని,పని చేయని దద్దమ్మలు మొరుగుతానే ఉంటారని గుర్తు చేశారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ నా నియోజక వర్గంలో ఎక్కువ మంది ప్రజలు ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు.కావున మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లు ఎక్కువ కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ అనికుమార్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, రేగీదీతి చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగళి వెంకటరెడ్డి,స్థానిక నాయకులు జోరిక పూల, చరణ్ తేజ్,మేడిపల్లి మదన్, బిళ్ళ ఉదయరెడ్డి, ఎలా పూర్ సునీల్, వెంకన్న, సురేంద్రరెడ్డి. శ్రీనివాస్,వెంకటస్వామి, జే.రవీందర్, ఎ.నరసింహా రాములు వివిధ శాఖల జిల్లా మండల గ్రామస్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో "ఐశ్వర్య "బియ్యం బ్రాండ్ ఐశ్వర్య స్టోర్ ని ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ సర్కిల్ గెస్ట్ హౌస్ రోడ్ లో ఆదివారం రోజు ఉదయం ఐశ్వర్య రైస్ బ్రాండ్ స్టోర్ ని శ్రీ శ్రీనివాస ఏజెన్సీ ఆధ్వర్యంలో హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ అజిత్ ఖాన్ ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ కే సంతోష్ కుమార్ సంయుక్తంగా ఈ స్టోర్ ని ప్రారంభించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న హనుమకొండ గ్రంథాలయ చైర్మన్ అజిజ్ ఖాన్ మాట్లాడుతూ ఐశ్వర్య వారి దంపుడు బియ్యం క్వాలిటీ కలిగిన బియ్యం స్టోర్ ని హనుమకొండలో ప్రారంభించడం సంతోషకరమైన విషయమని ఈ ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారు తయారు చేసేటువంటి వివిధ రకాల బియ్యం ప్రోడక్ట్స్ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఈ బియ్యం వాడటం వల్ల మనిషి శరీరానికి కావలసిన పోషక విలువలు బి కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ సమృద్ధిగా అందుతుందని దీనివల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఈ ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ 40 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో బియ్యం వ్యాపారాన్ని కొనసాగిస్తూ సంవత్సరం పాటు నిల్వ ఉంచిన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీరీస్ వారు నూతనమైన పద్ధతుల ద్వారా బియ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు అంతేకాకుండా ఈ కంపెనీ వారు డయాబెటిక్ స్పెషల్ రైస్ బాలింత బియ్యం లో జిఐ రైస్ వరి నూక ఇడ్లీ రవ్వ పెసరవ్వ తో పాటు దంపుడు బియ్యం క్వాలిటీ కలిగిన వివిధ రకాల రైస్ ప్రొడక్ట్స్ ని మార్కెట్లో అందుబాటులో కి తీసుకొస్తున్నారు ఈ ఐశ్వర్య ఫుడ్ ఇండస్ట్రీ వారు అందించే బియ్యం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతారని ఆశిస్తూ ఈ ఐశ్వర్య బియ్యం సరసమైన ధర లు శ్రీ శ్రీనివాస ఏజెన్సీ వారి స్టోర్ లో అందుబాటులో ఉంచుతున్నారు ఈ కార్యక్రమంలో అజీజ్ ఖాన్ తోపాటు కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, సృజన్ ఐశ్వర్య గ్రూప్ కంపెనీ ప్రతినిధులు కృష్ణ శ్రీకాంత్ శీను నవీన్ నాగరాజ్ భాస్కర్ పవన్ పాల్గొన్నారు



# ఆర్టీసీలో త్వరలో మ్రోగనున్న సమ్మె సైరన్ ?

**నేడు సమ్మె నోటీసు ఇవ్వనున్న ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీఇచ్చిన హామీలను నిలబెట్టుకోనందున సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు**

జనవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోనందున ఆర్టీసీలోని ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలో కొన్ని సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన తమ మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీ కార్మిక సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని జేఏసీ నాయకుల వాదన. అంతేకాక పలు దఫాలు కార్మికుల సమస్యలపై అనేక రకాల పోరాటాలు చేసినా ఫలితం లేకపోవడంతో ఈ నెల 27న ఆర్టీసీ మేనేజ్మెంట్ కు, ప్రభుత్వానికి ఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున సమ్మె నోటీసు ఇవ్వనున్నారు. ముఖ్యంగా కార్మికుల ప్రధాన సమస్యలైన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడం, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వాలని, 2017 వేతన సవరణ బకాయిలను, అన్ని డిఎ ల బకాయిలను వెంటనే చెల్లించాలని, 2021 వేతన సవరణ 30 ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆర్టీసీలో రిటైర్ అయిన కార్మికుల స్థానంలో వెంటనే రిక్రూట్మెంట్ జరపాలని, తదితర అనేక సమస్యలపై సమ్మె నోటీసు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేస్తూ సంఘాలు లేకుండా చేయడంతో కార్మికులపై మేనేజ్మెంట్ తీవ్రమైన పని భారం మోపినట్లు కార్మిక సంఘాల ఆరోపిస్తున్నాయి. అనేకమంది కార్మికులు పని ఒత్తిడి కారణంగా గుండెపోటు కు గురై చనిపోయినట్లు కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జాక్ నాయకులు కోరుతున్నారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల ప్రభావం తీవ్రంగా పడనున్నట్లు తెలుస్తోంది. సమ్మె నోటీసు ఇచ్చిన 14 రోజుల లోపు కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఏ క్షణానైనా సమ్మెలోకి ఆర్టీసీ కార్మికులు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులను, ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కలిసి తమకు మద్దతు తెలపాలని ఉద్యోగ సంఘాల నాయకులను, ప్రతిపక్ష పార్టీల నాయకులను కోరినట్లు తెలుస్తోంది.



# విద్యార్థినిలు దృఢ సంకల్పంతో చదువుకోవాలి...

**విద్యార్థులకు అవార్డు ప్రధానంలో కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

స్థానిక మోడల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఎల్కతుర్తి మోడల్ స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన నాటికకు హనుమకొండ జిల్లా స్థాయి అవార్డు లభించింది. మోడల్ స్కూల్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులు హింగే లక్కి, బుస్సారి ప్రణీత, కుర్ర సింధుజ లు జాతీయ రహదారి భద్రత భద్రతపై నాటికను ప్రదర్శించారు. ఆ నాటికకు హనుమకొండ జిల్లా స్థాయి పోటీలో తృతీయ బహుమతి దక్కిందనీ పాఠశాల ప్రిన్సిపాల్ అన్నారు తృతీయ బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థినులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, సంతోషం వ్యక్తం చేశారు . జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వరంగల్ సిపి అంబర్ కిషోర్ షూ వారి చేతుల మీదనుండి పరేడ్ గ్రౌండ్ లో అందించగా బహుమతుల ప్రదానంతో కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు...



# ZPSS రాయపర్తి హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త జనవరి 26

రాపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దినోత్సవ వేడుక పిల్లలకు ఆటపాటలలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు



పరీక్షలలో కూడా మంచి ర్యాంక్స్ తెచ్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పిల్లలకు బహుమతులు స్పాన్సర్ చేసిన గార బిక్షపతి మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో ఈ బహుమతులు ప్రధానం చేస్తున్నాను అలాగే మీరు విద్యలో మంచి చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని గవర్నమెంట్ స్కూలు లో చదివిన మా తమ్ముడు డాక్టర్స్ అయ్యారని అలాగే మీరు కూడా ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటూ పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మళ్ళీ బహుమతి ప్రధానోత్సవం చేస్తానని గారే బిక్షపతి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు నృత్యాలు చేస్తూ గ్రంథం దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారుచీ

# 51 వ డివిజన్లో ఘనంగా గణతంత్ర వేడుకలు

జనవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :

ఆదివారం ఉదయం హన్మకొండలోని 51వ డివిజన్ సర్క్యూట్ హౌస్ రోడ్లో శ్రీ సాయి మీర కల్చరల్ సేవా సమితి, వ్యవస్థాపక అధ్యక్షుడు పోతన చారి వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినయి. దీనికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు కొండ నాగరాజు మాట్లాడుతూ కళలకు సాంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించుటలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదట్నుంచి ముందంజలో ఉందని, దీనిలో భాగంగానే మన గౌరవ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు కాళోజీ కళక్షేత్రాన్ని పూర్తిచేసి ప్రజలకు అందించిన విషయం సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. 75వ గణతంత్ర ఉత్సవాలు ఈ విధంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల అనిల్ రవి నాయక్ రాజు అఫ్జల్ పాల్గొన్నారు.



# గణతంత్ర వేడుకలో కార్మికులు

భీమదేవరపల్లి జనవరి 26 ప్రభాతవార్త:

గణతంత్ర వేడుకల్లో భవన నిర్మాణ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం రోజున మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్మికులు ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకల్లో కార్మికులు జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి ,లక్ష్మీపతి, ముత్యం అశోక్ ఎదులాపురం మొగిలి, యదులాపురం సంపత్, ఏదిలాపురం సదానందం, మాడుగుల రామస్వామి రామచంద్రం ప్రేమ సాగర్ తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

ఐనవోలు,ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.ఆదివారం మండలంలోని రాంనగర్ గ్రామ రై తు వేదికలో ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను టె స్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రా వు ప్రారంభించారు.ఇందిరమ్మ ఇం డ్లుకి 140 మంది అర్హులు కాగా అందులో ఆరుగురికి మంజూరు కాగా సంబంధించిన పత్రాలు ఇచ్చారు.మిగతావి విడతల వారిగా ఇవ్వనున్నారు.13 రేషన్ కార్డుల లబ్ధిదారులకు పత్రాలు, 20 మందికి ఆత్మీయ భరోసా అందజేశారు.ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ మాట్లా డారు.రైతు భరోసా ద్వారా రాంన గర్ గ్రామానికి 1965 మంది రైతు లకు 2 కోట్ల 76 లక్షల 44 వేల రూ పాయలు అంద జేశామన్నా రు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో 21 మంది భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మొదటి విడతగా 6 వేల చొప్పున ఆత్మీయ భరోసా అందిస్తున్నామ న్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఇండ్లు లేని పేద కుటుం బాలకు మొదటి విడతగా ఈ గ్రామం నుండి 140 మంది కుటుంబాలకు ఇందిర మ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరు గుతుందన్నారు.ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు.వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు.రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు.దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుం దన్నారు.ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి10 లక్షలకు పెంచుకున్నామన్నారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్ద ఎన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు.కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల,ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనురా ధ, ఎమ్మార్వో విక్రమ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఏవో సునీల్ కుమార్, ఎంపీఓ రఘుపతి, ఏపీఓ కుమార స్వామి,గ్రామ ప్రత్యేక అధికారి రవి కుమార్,వివిధ శాఖల అధికారు లు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్త లు,లబ్ధిదారులు, పాల్గొన్నారు...




## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం

భీమదేవరపల్లి జనవరి 26 ప్రభాతవార్త:

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని



అధికారులు అయిన తాసిల్దార్ కార్యాలయంలో పోలీస్ వందన సమర్పణం అనంతరం ఎమ్మార్వో ప్రవీణ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం ,మండల విద్యా కార్యాలయంలో ఇన్చార్జి ఎంఈఓ సునీత రాణి, ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయిబాబు, వంగర పోలీస్ స్టేషన్లో ఎస్సై దివ్య, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ స్వరూప, తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానంలో ఈవో కిషన్ రావు,మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరు తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్యాలయంలోని సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు టై బెల్టులు ఉచితంగా పంపిణీ సంతోషం వ్యక్తం చేసిన తల్లి తండ్రులు ....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని దామేర గ్రామ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ లో ధాత గొలిపెల్లి సందీప్ ఆధ్వర్యములో ప్రధానం చేసినారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ఎర్ర తిరుపతి. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ( లి.సీ.లి బీ.లీ ) గోలిపల్లి సమ్మయ్య రిటైర్డ్ పి జి హెచ్ ఎం శ్రీమతి గోలిపల్లి రాజేశ్వరి ఎస్ జి టి టీచర్ దంపతుల ఆధ్వర్యములో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలకు ఇవ్వడం సంతోషకరంగా ఉందని దాత గోలిపల్లి సందీప్ మీడియా ద్వారా ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో సహ ఉపాధ్యాయులు రాజేశ్వరి ,మంద జయప్రద విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్.సతీష్ ,రూప,మోనిక ,రమ్య,ప్రేమలత,కుమారస్వామి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న కూడా చైర్మన్ వెనుకాల వెంకట్రామిరెడ్డి

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న కాకతీయ



అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలించి గ్రామ శివారులో నీ ప్రభుత్వ నికి సంబందించిన కాలి స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం భవిషత్ అభివృద్ధి కోసం పరిశీలించినట్లు కూడ చైర్మన్ ఇనగాల వెంకట్ రామిరెడ్డి అన్నారు వారితోపాటు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి గోలి రాజేశర్వ రావు , గొర్రె మహేందర్ కడారి సురేందర్ మాటురి సారయ్య, బొంకూరి యాదగిరి పాల్గొన్నారు

## ఎల్కతుర్తి లో గణతంత్ర వేడుకలు...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా కుల సంఘాలు ప్రభుత్వ పంచాయితీ కార్యాలయంలో ప్రైమరీ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి సెంటర్లో స్థానిక ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్లో సిఐ కార్యాలయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకొని ఆయా కార్యాలయంలో జెండావిష్కరించారు పాఠశాలల్లో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ విజయకుమార్ తాసిల్దార్ కార్యాలయంలో జగత్ సింగ్ జెండా ఆవిష్కరించగా దామెరలోఅంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో అంబేద్కర్ యూత్ అద్యక్షులు శ్రీనివాస్ కుమార్ లాడెన్ జెండా ఆవిష్కరించారు..



## వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

76వ గణతంత్ర దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్



పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం భవనం ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సాయుధ పోలీసులు ఇతర పోలీస్ సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడంతో పాటు చిన్నారులకు స్వీట్లను అందజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నడికూడ,జనవరి 26,ప్రభాతవార్త:

నడికూడ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో



నాగరాజు జెండా ఆవిష్కరణ చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఓ, చేతన కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయగా ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని రైతు వేదికలో ఏఓ జైసింగ్ జెండా ఆవిష్కరించారు. వివిద ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా సమఖ్య భవన్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నడికూడ,జనవరి 26,ప్రభాతవార్త:

నడికూడ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగరాజు జెండా ఆవిష్కరణ చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఓ, చేతన కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయగా ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని రైతు వేదికలో ఏఓ జైసింగ్ జెండా ఆవిష్కరించారు. వివిద ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా సమఖ్య భవన్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి.



# ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజ్ కార్యాలయంలో అత్యంత వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలు

**అమెరికాతో భారతదేశం పోటీపడాలిప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలోకి రావాలిఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను**

*జనవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :*

ప్రపంచంతో భారతదేశం పోటీ పడాలని అలాగే ప్రపంచంలో భారతదేశ మొదటి స్థానంలో ఉండాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ అన్నారు. ఆదివారం ఉదయం గణతంత్ర దినోత్సవ సందర్భంగా రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ కావించారు. అనంతరం రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ మొన్న అమెరికాలో జరిగిన ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ గెలిచాడని, గెలిచిన వెంటనే డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ వలస వాదులను అమెరికాలోకి రానివ్వమని ఒక ప్రకటన చేయటం భారతదేశ ప్రజలను బాధపెట్టిందని అన్నారు. మనవాళ్లు అమెరికా వెళ్లకుండా ఇక్కడే ఉండి మన యొక్క శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని ప్రపంచంలోనే భారతదేశం మొదటి స్థానంలో ఉండాలని అన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశాలలో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని, ప్రపంచ జనాభాలో భారతదేశం రెండో స్థానంలో ఉన్నదని అన్నారు. కాబట్టి ప్రపంచ దేశాలలో అతిపెద్ద దేశమైన అమెరికాతో పోటీపడి భారతదేశం అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. ఆర్టీసీ కుటుంబాల పిల్లలు కూడా మంచి చదువులు చదువుకొని ఇక్కడే భారత దేశ అభివృద్ధికి పాటుపడి ప్రపంచ దేశాలలో భారతదేశం మొదటి స్థానం లో ఉండే విధంగా చేయాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రాజ్యాంగంలో భారత దేశంలో ఉన్న విభిన్న జాతులు, విభిన్న మతాల వారికి అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ స్వతంత్రం కలిగించే విధంగా రాజ్యాంగం రచించిన మహానుభావుడని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లే ఈ రోజున మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని అన్నారు. అటువంటి గొప్ప మహానుభావుడు మన దేశంలో పుట్టడం భారతదేశానికి గొప్ప గర్వకారణమని అన్నారు. ఈ రోజున ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో పెట్టిన ఆర్టికల్ వల్లేనని దేశానికి చిన్న రాష్ట్రాల ప్రాముఖ్యతను రాజ్యాంగంలో అంబేద్కర్ పెట్టడం వల్లే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ముఖ్యంగా ఆర్టీసి నష్టాల ఊబిలో ఉన్న సమయంలో ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి ఆర్టీసీకి ఒక బూస్ట్ అయ్యిందని, ఈ రోజున మహాలక్ష్మి పథకం వలన ఆర్టీసీ మంచి లాభాలను గడిస్తుందని, మహాలక్ష్మి పథకం హీరోలు మరెవరో కాదని మన కండక్టర్, డ్రైవర్ లేని అన్నారు. దేశంలో మహాలక్ష్మి పథకం ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ముందుందని దానికి కారకులు తెలంగాణ ఆర్టీసీ కార్మికులని అన్నారు. వారికి వృత్తిపరంగా ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ కేశవరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ మాధవరావు, ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఈ ఈ భాస్కర్, ఏవో రవీందర్, పి ఓ ఆఫీస్ సూపరింటెంట్ వీరన్న, ఏవో ఆఫీస్ సూపరింటెంట్ సురేందర్, డిప్యూటీ ఆర్ ఎం పిఎ జి వి రావు, అద్దె బస్సుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బాసని రవి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు కొత్త నాగయ్య, గూడెల్లి దేవేందర్, ఎల్లయ్య, లకావత్ సంతోష్ కుమార్, మురళి, మూడు రమేష్, డైనగేస్ వీరా, బీసీ సంఘం నాయకులు సాంబయ్య రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# వరంగల్ నగరంలో త్రివర్ణ పతాకంతో బైకు ర్యాలీ.

*జనవరి 26,ప్రభాత వార్త*

వరంగల్ కలెక్టరేట్ ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటి చెప్పాలని వరంగల్ మార్వాడి సంఘం నాయకులు రాజేష్ ఉపాధ్యాయ యువతకు పిలుపునిచ్చారు. 76వ గణ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని



వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా, పోచంమైదాన్, ఎంజీఎం సర్కిల్, బట్టల బజార్ ఫ్లైఓవర్ మీదిగా అండర్ బ్రిడ్జి వరకు అభిషేక్ నాగల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర భాగంగా జాతీయ జెండా ప్రదర్శిస్తూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ తిరంగా యాత్రలో పెద్ద ఎత్తున యువత, వివిధ వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో మన దేశభక్తిని చాటి చెప్పాలని వరంగల్ నగరంలో మొట్టమొదటిసారిగా వరంగల్ హనుమకొండ కాజీపేట ప్రాంతాలలోని అందరం కలిసి తిరంగా యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్ కేసనపల్లి కైలాష్ కొలోరియా విష్ణు సారడ తో పాటు మీద వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోగుల

*నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త*

పట్టణంలోని శాంతినగర్ నిరుపేద కుటుంబానికి చెందిన కురిమిల్ల కృష్ణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళ్లర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కట్ల రామచందర్‌రెడ్డి, కొంపెల్లి రాజేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంతీస విగ్నేష్‌గౌడ్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌సిలో గొడవపై సూపరిండెంట్ విచారణ

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

స్థానిక సిహెచ్‌సిలోని ఇన్‌పేషంట్ విభాగంలో ఈనెల 25 సాయంత్రం వైద్యురాలికి, నర్సుకు మధ్య గొడవ జరిగి పరస్పరం చేయిచేసుకున్న సంఘటనపై సూరిండెంట్ వీరన్న ఆదివారం విచారణ జరిపారు. ఆసుపత్రికి వైద్య సహాయం కొరకు వచ్చిన ఇద్దరు వ్యక్తులకు చికిత్స అందించే విషయంలో డ్యూటీలో ఉన్న వైద్యురాలు సునిత, నర్సు సరళల మధ్య గొడవ జరిగి అదికాస్తా పరస్పరం చేయి చేసుకునే పరిస్థితికి దారి తీసింది. దీనిపై ఆదివారం ఉదయం విధులకు హాజరైన సూపరిండెంట్ వీరన్న సిబ్బందితో మాట్లాడి జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆసుపత్రిలో గొడవ విషయం వాస్తవమేనని, తన విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది చెప్పలేమని అన్నారు. అప్పటి వరకు వీరిద్దరు తమ విధుల్లో యధావిధిగా కొనసాగుతారని తెలిపారు. ఇదిలా ఉండగా నర్సుపై వైద్యురాలి దాడిని నిరసిస్తూ ఆదివారం ఉదయం ఆందోళనకు సిద్ధమవుతున్న సిబ్బందికి సూపరిండెంట్ నచ్చచెప్పి ఆ ప్రయత్నాన్ని విరమింపచేసినట్లు తెలిసింది.

# పథకాలు ప్రారంభించిన సిఎం సలహాదారు

*కేసముద్రం, జనవరి 26, ప్రభాతవార్త*

ప్రభుత్వ ప్రజాపాలనలోని నాలుగు పథకాలను మండలంలోని గాంధీనగర్‌లో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న వీరు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల మంజూరుకు సంబంధించి గాంధీనగర్‌లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సంబంధిత పథకాలను ప్రారంభించారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వీరు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ రాంనాథ్‌కేకన్, ఆర్డీఓ కృష్ణవేణి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్లు అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి, ప్రాంతీయ అథారిటీ చైర్మన్ రావుల మురళి, తహసిల్దార్ దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓ క్రాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.



# భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండాను ఎగరేసిన మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

*జనవరి 26, ప్రభాతవార్త బాలసముద్రం :*

టిఆర్ఎస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణులు కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ గారు జెండాను ఎగరవేశారు,



అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. రాజ్యాంగం వర్ధిల్లాలి, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి, అంబేద్కర్ గారి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ...స్వపరిపాన ప్రారంభమైన మహోన్నతమైన రోజు నేడు, భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనది అని అన్నారు. భారతీయ పౌరులకు హక్కులను, బాధ్యతలను అందించింది. భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం, ఆర్టికల్ 3 కారణంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సుగమమం అయ్యింది. అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ఏర్పాటు తోనే దేశ అభివృద్ధి చెందుతుందని ఆనాడే అన్నారు. తెలంగాణ రాష్ట్రం బీఆర్ ఎస్ హయాంలో గత పదేళ్లలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా వెలుగొందింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు విద్య, వైద్యం అద్భుతంగా అందించడం జరిగింది. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల, ప్రశ్నించే శక్తుల హక్కులను కాలరాస్తోంది, అక్రమ కేసులు, అరెస్టులకు తెగబడుతోంది అని అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు ఏకమై అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పటిష్టంగా అమలయ్యే విధంగా కలిసి పోరాడుదాం అని దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.

# వేలేరు మండల కేంద్రంలోని జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు

*వేలేరు జనవరి 26 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్, మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కోమి, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య జెండాను ఆవిష్కరించారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన నిరుపేద సయ్యద్ జానీకి సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.4లక్షల ఆర్థిక సహాయ చెక్కును ఆదివారం కాంగ్రెస్‌పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యాకుబ్‌పాషా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్సల కొరకు మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి ఈ మొత్తం మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ యాకుబ్‌పాషా, రహీం, ఖదీర్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో



ఆదివారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని దాత రిటైర్డ్ లెక్చరర్, బత్తుల వీరయ్యచౌదరి, పాఠశాల హెచ్ఎం నాగోతు శౌరీలు ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. ఈ వేడుకలో యూత్ నాయకులు మంద నరేష్, గ్రామ కార్యదర్శి మమత, రిటైర్డ్ టీచర్ రోజా, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ టీసీ వెల్ఫేర్ హైదరాబాద్, విమలాదేవి, సిబ్బంది, పద్మ, మాధవి, యువత, మంద ప్రవీణ్, పాప, చంటి, అల్లావుద్దిన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## తమ్ముడి జ్ఞాపకార్థం బహుమతుల అందజేత

చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో దాతలు విద్యార్థులకు



బహుమతుల పంపిణీ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి దప్పెట కృష్ణంరాజు, సోదరుడు విజేందర్, కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ మేరకు అతని సోదరుడు పంచాయతీ కార్యదర్శి విద్యార్థులకు రూ.18వేల విలువ కలిగిన బహుమతులను వారికి అందించారు. అలాగే గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు సైతం బహుమతులు అందించారు. కాగా బహుమతులు అందించి పాఠశాల, విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న దాతలకు పాఠశాల హెచ్ఎం జయ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## పథకాల అమలు నిరంతర ప్రక్రియ ఆందోళన చెందవద్దు

### -మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త

పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఆందోళన చెందకుండా దరఖాస్తు చేసుకోవాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పర్శనాయకతండాలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాల ప్రారంభోత్సవ సభ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఇంకా ఎవరైనా లబ్ధిదారుల పేరు రాని యెడల వారి ఎలాంటి ఆందోళన చెందకూడదని ఈ యొక్క పథకాలు నిరంతర ప్రక్రియ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎంఆర్వో, ఎంపిడివో, ప్రజా పాలన, స్పెషల్ ఆఫీసర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు

దుగ్గొండి, జనవరి 26, ప్రభాతవార్త

దుగ్గొండి మండలంలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు అధికారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.



ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకల్లో దుగ్గొండి ఎంపిడివో డా.లెక్కల అరుందతి తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎస్ఐ నీలం వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి బాలాజీనాయక్, సీనియర్ అసిస్టెంట్ రేణుకదేవి అవార్డులను అందుకున్నారు. మండలంలో ఉత్తమ సేవలు అందుకుంటున్నందుకుగాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## డిఈఓసీసీ గార్లపాటి నిరంజన్‌రెడ్డికి ఉత్తమ అవార్డు

నెక్కొండ, జనవరి 26, ప్రభాతవార్త

నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన డిఈఓసీసీ



గార్లపాటి నిరంజన్‌రెడ్డి, నెక్కొండ మండలం నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు అందుకున్నారు. నెక్కొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం, కానిస్టేబుల్స్ బి.రమేష్, అలంకానిపేట కార్యదర్శి మధు, రెవిన్యూ సర్వేయర్ కుషల్, ఈజీఎస్ టెక్నికల్, అసిస్టెంట్ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ నాగారం సత్యం, ఉత్తమ ఉద్యోగులుగా కలెక్టర్ డా.సత్యశారద చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

## బాలయ్య అభిమానుల సంబరాలు

నెక్కొండ, జనవరి 26, ప్రభాతవార్త

సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంతో ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నందమూరి బాలకృష్ణ అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. అఖిల భారత నందమూరి అభిమాన సంఘాల ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేసు లక్ష్మణ మాట్లాడుతూ తండ్రికి తగ్గ వారసుడిగా నటనలో తనకంటూ ఒక ప్రత్యేకతను తెలుగు నాట అభిమానులకు చూపించారని అనర్గళంగా డైలాగులు చదివే సత్తా నందమూరి కుటుంబానికి ఉందని తన నటనను డైలాగుల పరంపరను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి గౌరవించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి నందమూరి బాలకృష్ణ అభిమానుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నందమూరి బాలకృష్ణ అభిమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎం.నరసింహారెడ్డి, గరికపాటి రామ్‌గోపాల్, ఉపేందర్, సంపల్ల లక్ష్మణ్‌చారి, పైండ్ల రాములు, కేశబోయిన మల్లయ్య, కొత్త వీరారెడ్డి, యస్ ఉపేందర్, కేశబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్

దుగ్గొండి, జనవరి 26, ప్రభాతవార్త

అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో ఆదివారం ప్రజాపాలన సమావేశం జరిగింది. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రైతు భరోసాతో అన్నదాతల కళ్లల్లో ఆనందాన్ని చూడాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. రైతు భరోసా 438 మందికి, రేషన్ కార్డులు 69, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 24, ఇందిరమ్మ గృహాలు 78 మందికి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంగీత లక్ష్మి జిల్లా వ్యవసాయ అధికారి అనారాధ, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, ఎంపివో మోడెం శ్రీధర్‌గౌడ్, ఏఈవో వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని మహాత్మగాంధీ రోడ్డు కూడలిలో హరితయూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే గాంధీ విగ్రహానికి సంబంధించి భూమి పూజను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిర్వహించారు. అనంతరం విగ్రహానికి సంబంధించిన నిర్మాణ గోడకు శ్రీకారం చుట్టారు. అనంతరం యూత్ క్లబ్ అధ్యక్షుడు వైనాల మధు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి,



అహింస, బోధన అనే సూక్తులతో స్వతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపి భారత స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల్లో ముఖ్యమైన వారిలో మహాత్మగాంధీ ఒక్కరిని ఆయన గుర్తు చేశారు. ఒక వ్యక్తి మరోవ్యక్తి పట్ల ప్రేమ, సుగుణం లాంటి అలవాట్లను అలవర్చుకునే విధంగా ముందుకు నడిచిన మహనీయుడు కరమ్‌చంద్‌గాంధీ అని ఆయన పేర్కొన్నారు. విగ్రహదాత, ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లుగుప్తాను మహాత్మగాంధీ విగ్రహాన్ని బహూకరిస్తున్న సందర్భంలో ఆయనను మాజీ ఎమ్మెల్యే పెద్దితో పాటు యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, పిట్టల ప్రవీణ్, మేడపల్లి రాజు, లక్ష్మణ్, ముత్యాల కుమార్, కర్నకంటి నవీన్, బూర సాయికుమార్, ఎండి.సుభాన్, పిట్టల వెంకన్న, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, స్థానికులు సట్ల శ్రీనివాస్‌గౌడ్, పాండవుల రాంబాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు సిపిఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య

గార్ల, జనవరి26 ప్రభాతవార్త:

సిపిఎం సీనియర్ నాయకులు, రాష్ట్రకమిటీ సభ్యులు కాసాని ఐలయ్య ఆదర్శప్రాయుడని సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం గుండెపోటుతో మరణించిన కొత్తగూడెం జిల్లా మాజీ కార్యదర్శి కాసాని ఐలయ్య సంతాప సభను ఆదివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమానికి కాసాని ఎనలేని సేవలను చేశారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, చింతమౌనిక, 2వశాఖ కార్యదర్శి అలవాల రామకృష్ణ, వివిధ శాఖల కమిటి సభ్యులు గుండేటి వీరభద్రం, తాళ్ళపల్లి శంకర్, సంగు నాగరాజు, నాగేశ్వరరావు, ఉమావతి, నరేష్, చందు, వెంకటగిరి, జీపికార్మికుడు జితేందర్, తదితరులున్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -లబ్ధిదారులకు పత్రాల పంపిణి

## -మహబూబాబాద్ ఎంపి బలరామ్‌నాయక్

**నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త**

అర్హులందరికి రాజకీయాలకు అతీతంగా నేరుగా సంక్షేమ పతకాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరామ్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలోని రామథీర్ధం గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి బాలరామ్‌నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను అందించకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో ఏ ఒక్క నిరుపేదకు బిఆర్ఎస్ ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం, రేషన్



కార్డులు ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. ఇదిగమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిని ఒక్కటొక్కటిగా నెరవేరుస్తూ గతంలో రాజకీయాలకు అతీతంగా రైతు రుణమాఫీ చేసిందని నేడు ప్రజాపాలన పేరుతో నేరుగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందేవిధంగా ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ రైతు భరోసా రేషన్ కార్డులను నిరంతర ప్రక్రియగా అర్హులైన లబ్ధిదారులకు గణతంత్ర వేడుక రోజు నుండే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించేందుకు ముందుకు సాగుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎల్లవేళలా నిర్విరామ కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన గ్రామ సభల్లో అర్హులై ఉండి సూచించిన పథకాలు అందనట్లయితే అర్హత కలిగిన కుటుంబాలు చింతించాల్సిన అవసరం లేదని నిరంతర ప్రక్రియగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అనంతరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఆయా పథకాలకు సంబంధించిన పత్రాలను అందజేశారు. 15 సంవత్సరాల క్రితం తాను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు మనకు కనిపించే జాతీయ రహదారి తాను మంజూరి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. నేడు రైతన్నలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇటీవల కోట్ల రూపాయలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, తాను ముఖ్యమంత్రి ద్వారా ఒప్పించి నిధులు మంజూరి చేయించామని ఆయన పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వదమే మాకు సంకల్ప బలమని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డివో కౌసల్యదేవి, మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, మండల వ్యవసాయ అధికారి రజిత, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :**

ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి కార్తీక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్ ఉమర్ గణేష్ రాజు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనగామకోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం



న్యాయవాదులు, కోర్టు సిబ్బంది గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడలు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో గెలిచిన వారికి ప్రధానన్యాయమూర్తి డి. రవీంద్రశర్మ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికారిసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ ఈ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే. సందీప, సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ డి. వెంకట్రాంనరసయ్య, జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్రబుషి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ లీడర్స్, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్పూర్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిల్పూర్, జనవరి 26 ప్రభాతవార్త :**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చిల్పూరు మండలకేంద్రంలో



ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సరస్వతి జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్, కెజివిపి పాఠశాలలో, ఎస్ఓ ప్రశాంతి, గ్రామపంచాయతీలలో, కార్యదర్శిలు వివిధ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో, ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షులు, యువజన సంఘాలు, యూనియన్ నాయకులు, జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# సర్కారీ పాఠశాలకు బల్లల అందచేత

**పాలకుర్తి, జనవరి 26 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలం గూడూరు ఉన్నత పాఠశాలకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన మైక్రో ప్యాక్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ ప్రతినిధులు ఆదివారం 25 బల్లాలను బడికి అందజేశారు. వీటి విలువ సుమారు రూ.5 లక్షల వరకు ఉంటుందని కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు. సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, బడుల బాగుకు తమ కంపెనీ దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు, సహాయ కార్యకలాపాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మాజీ ఎంపిటిసి బెల్లి దేవేందర్, ఎల్లయ్య, ఆర్తి పరాంకుశం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి, జనవరి 26 ప్రభాతవార్త :**

పాలకుర్తిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఊరువాడ అంతటా



ఆదివారం నిర్వహించారు. పాలకుర్తిలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని జెండాఎగరవేశారు. కాంగ్రెస్ , బారాస, భాజపా కార్యాలయాల్లో ఆయాపార్టీల మండలఅధ్యక్షులు కుమారస్వామి, నవీన్, రవికుమార్ జెండాలు ఎదురవేశారు. బడుల్లో ఆటపాటల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సీఐ మహేందర్రెడ్డి , ఎస్ఐ పవన్ కుమార్ కానుకల అందజేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**తరిగొప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఆదివారం



ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగేశ్వర చారి జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, గ్రామపంచాయతీలో, కార్యదర్శి భాగ్యలక్ష్మి, వివిధ పార్టీల అధ్యక్షులు, యువజన సంఘాలు, యూనియన్ నాయకులు, జెండా ను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రఘునాథపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దూదిమెట్ల నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, వెలుగు ఆఫీస్ వద్ద ఏపీఎం సారయ్య, రూరల్ పోలీస్ స్టేషన్లో వద్ద రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మహ్మద్ మోసిన్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, డిప్యూటీ తహసిల్దార్ చుంచు శంకర్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో పాటు పోలీసులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతుల అందజేత

### -సొసైటి డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

బయ్యారం,జనవరి26,ప్రభాతవార్త:

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగాపురం యుపిఎస్ పాఠశాలలో హెచ్.ఎం రామారావు ఆధ్వర్యంలో జాతీయ జెండా



ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల సొసైటి డైరెక్టర్, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్, గ్రామ సమైక్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లు పాల్గొని పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. బహుమతుల దాత సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రమేష్, వీరన్న, ఉపాధ్యాయ బృందం లింగ్య, రాంబాబు, రమేష్, లక్ష్మినారాయణ, కుమారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బుజ్జి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపికైన కంబాలపల్లి విద్యార్థిని

మహబూబాబాద్ రూరల్,జనవరి26,ప్రభాతవార్త:

విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకి కంబాలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏనుగ ఇందు ఎక్స్పాండబుల్ సీలింగ్ ఫ్యాన్ రాడ్ అనే ప్రదర్శనకు గాను ఎంపికయ్యారు. గైడ్ టీచర్‌గా ఝాన్సీ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మయూరి, హెడ్మాస్టర్ రమేష్‌బాబు, విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్‌బి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాణి, సతీష్, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, వెంకటేశ్వర్లు, కవిత పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ కార్యాలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరేష్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ గుగులోతు రవి, ఎంపిడివో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్, ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారిణి ఎల్లమ్మ, పోలీస్ స్టేషన్‌లో సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు దొడ్డారపు సైదులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు స్వతంత్ర్య సమరయోధుల వేషాధారణలతో అలరించారు.



## ప్రజలకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలి

మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త:

ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రజా ప్రతినిదులుగా అవకాశం రావడం మనందరి అదృష్టమని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాయలంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర కుమారిరవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం శ్రమించిన మరిపెడ



మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కౌన్సిల్‌కు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలతో మమేకమై సేవ చేసే వారిని ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తారన్నారు. ఐదు సంవత్సరాల పాటు మరిపెడ సేవలందించిన కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్‌లను, కోఆప్షన్ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్‌రావు, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకన్న, కృష్ణ, రెడ్డి, రవిగౌడ్, భాస్కర్, రఘు, నాగేశ్వరరావు, బాలాజి, మానిక్యం, అశోక్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకు లు, మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

### -ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్

మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త:

టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అనా్రను. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిధి గృహం



ఎదుట తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున వారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభివృద్ధే ద్యేయంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాలను ప్రజలకు అందజేశామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే ఇచ్చిన హామిలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, తాజుద్దిన్, రవినాయక్, అఫ్జల్, బీకునాయక్, సురేష్‌నాయక్, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

మహబూబాబాద్ టౌన్,జనవరి26,ప్రభాతవార్త:

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్‌రోడ్‌లో టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పోతురాజు రాజు, విజయ, ఎం.డి అరుణ్, వెన్నమల్ల వెంకటస్వామి, రవినాయక్, ముంజాల రాజేందర్‌గౌడ్, గఫూర్, రామ్‌నాయక్, నారాయణ, దుర్గేష్, కొత్త యుగందర్, నరేష్, వెంకన్న, సునిల్, కర్ణాకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

హసన్ పర్తి, జనవరి 26,ప్రభాతవార్త.

మండల కేంద్రంలోనీ ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో



గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంఘం అధ్యక్షుడు గోపరాజు ఉదయకుమార్ జెండా ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకల్లో రజక కుల సభ్యులు ఎలుకరాజు సదానందం,గోపరాజు యాదగిరి,కనకస్వామి,ఝ సుధాకర్,మొగిలి, నర్సయ్య, టీ.సాంబమూర్తి, ఎ.కుమారస్వామి, టి.సారయ్య, జి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దిక్సూచి బాబా సాహెబ్ అంబేద్కర్

### -అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దిక్సూచి, మేదావి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామ జాతీయ రహదారి పక్కన ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేదావి బిఆర్ అంబేద్కర్ జీవితం మనందరికి స్ఫూర్తి దాయకమన్నారు. ఆమహానుభావుడు రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. మన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు స్ఫూర్తి అంబేద్కర్ అని ఆయన రాసిన రాజ్యాంగమే అని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కులమతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రచించి ఆ ఫలాలను అందిపుచ్చుకునే విధంగా హక్కులు కల్పించిన మహనీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన పునరుద్గాటించారు. ఆ మహానుభావుడు ఏ కులానికో మతానికో వర్గానికో చెందిన వాడు కాదని భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శ ప్రాయుడన్నారు. నేటి వరకు జరుగుతున్న రిజర్వేషన్ల ప్రక్రియ ప్రపంచ మేదావి అయిన అంబేద్కర్ గారి రాజ్యాంగ సూచన మేరకే అని ఆయన తెలిపారు. అనంతరం అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించి భవిష్యత్ తరాలకు ఆయన మార్గదర్శకం కావాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ నాగజ్యోతి, నల్లబెల్లి మండల జడ్పిటిసి, వరంగల్ జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

బయ్యారం,జనవరి26,(ప్రభాతవార్త):
మండలకేంద్రంలోని బయ్యారం ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయిని ఇంద్రారెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో సొసైటి, అటవీశాఖ, పోలీస్, మండల అభివృద్ధి, రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పిఎంహెచ్ మహిళా వసతిగృహాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజర్ సువర్చల, సిఐ రవికుమార్, తహశీల్దారు విజయ, సూపరింటెండెంట్ దైవదీనం, ఎస్సై తిరుపతి, వ్యవసాయ అధికారి రాంజి, హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి, శ్రీధర్, అలీ, ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు, కపిల్, జిలాని, సతీష్, వినయ్, ప్రకాష్, సతీష్, సందీప్, పాల్గొన్నారు.

## టిఎన్జివోస్ భవన్‌లో గణతంత్ర వేడుకలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి26,(ప్రభాతవార్త):



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని టిఎన్జివోస్ భవన్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ మెంబర్ బ్రహ్మాచారి, సురేష్, నాగరాజు, చెన్నారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో గణతంత్ర వేడుకలు

మహబూబాబాద్ టౌన్,జనవరి26,(ప్రభాతవార్త):



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కోర్టులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కీసర పద్మాకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న టౌన్ సిఐ దేవేందర్

మహబూబాబాద్,జనవరి26,(ప్రభాతవార్త):
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్‌కు ఉత్తమ అవార్డును ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అందజేశారు. ఈ వేడుకల్లో ఎంపి బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు ఉన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న రూరల్ సిఐ సర్వయ్య

కురవి,జనవరి26,(ప్రభాతవార్త):



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్యకు ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌లు ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు ఉన్నారు.

## మండలంలో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

గార్ల, జనవరి26 (ప్రభాతవార్త):
వాడ వాడల, అన్ని గ్రామాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలతో మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం అన్ని గ్రామపంచాయితీలలో, స్థానిక ప్రభుత్వ, ప్రవేటు కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాలలో ఘనంగా జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. స్థానిక రక్షకభట నిలయంలో ఎస్సై షేక్ రియాజ్‌పాష పోలీస్‌సిబ్బందితో కలిసి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి కిషన్‌నాయక్, ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కావటి రామారావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవీందర్, ఇంజనీరు కార్యాలయంలో డిఈ వాసు, ఉపాధిహామీ కార్యాలయంలో ఏపిఓ సజన్‌స్వరూప్, ఐకెపి కార్యాలయంలో అధ్యక్షురాలు స్వాతి, సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఏఈ మహేందర్‌బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.రాజకుమారి, డిగ్రీకళాశాల డాక్టర్ డి.రాజు, ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జోగయ్య, కస్తురిబా పాఠశాలలో ఎస్ఓ ఉషారాణి, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో సంబందిత అధికారులు, వివిధ పార్టీ కార్యాలయాల్లో సంబందిత నాయకులు, మండలంలోని అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయజెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టి గణతంత్ర వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఏఎస్సై రవీందర్, సిఈఓ వెంకటేశ్వర్లు, నందిలాల్, వీరన్న, హిమబిందు, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ హన్మంతరావు, మాజీ ఎంపిపి, మాళోత్ వెంకట్‌లాల్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ధనియాకుల రామారావు, కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శ్రీను, నాగేశ్వరావు, మురళి తారకరామారావు, వై.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

గార్ల, జనవరి26 (ప్రభాతవార్త):
రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయనున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులు మంజూరు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇల్లందు



నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో పైలట్‌ప్రాజెక్టు కింద గుర్తించిన బిఆర్ఎన్ తండా గ్రామపంచాయితీలో ఆదివారం ప్రారంభోత్స కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతు ఎన్నికలలో బాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. ధరఖాస్తులు చేసుకున్న రేషన్‌కార్డులు లేని అర్హులైన వారికి రేషన్‌కార్డులను మంజూరు, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయభరోసా, రైతుభరోసా వంటి ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందించి వారి అభ్యున్నతికి కృషిచేయడమే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామంలో రైతుభరోసా కింద 88మంది రైతులు, ఆత్మీయ భరోసా కింద 24మంది, ఇందిరమ్మ ఇండ్లు కింద 21మంది, రేషన్‌కార్డులు కింద 17మంది లబ్దిదారుల గుర్తించి అబ్దిదారులకు ఈసందర్భంగా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాలను అర్హులు సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్, ఏపిఓ సజన్ స్వరూప్, ఏఈ రాజేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, మాజీ సర్పంచ్ బాణోత్ ప్రవళిక, మండల కాంగ్రెస్ నాయకులు బాణోత్ రవి, జాటోత్ రమేష్, హాథిరాం, కోలకుమార్, గుగులోత్‌శ్రీను, సుందర్, తోడేటి శ్రీను, గుడిచుట్ట నవీన్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## పాఠశాలకు వీల్‌చైర్, విద్యార్థులకు పరీక్షప్యాడులు, పెన్నులు పంపిణి

గార్ల, జనవరి26 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకొన్న 1997-98 పూర్వవిద్యార్థులు గుర్తింపుగా పాఠశాలకు వీల్‌చైర్, విద్యార్థులకు పరీక్షప్యాడులు, పెన్నులు పంపిణి చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్వవిద్యార్థులు పాఠశాలను సందర్శించి జెండావందన కార్యక్రమంలో పాల్గొని అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్ల నాగేశ్వరావు,లకు ఉపాధ్యాయులతో కలిసి వీల్‌చైర్ బహుకరించి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందించారు. పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షప్యాడులను, పెన్నులను పంపిణి చేశారు. కన్న తల్లిదండ్రులను గౌరవించాలని, గురువులను గౌరవిస్తు బోధించే పాఠాలను క్రమశిక్షణతో శ్రద్ధగా విని చదువుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని ఈసందర్భంగా పూర్వవిద్యార్థులు విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఈఓ గుడి రాంప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, చింతనిప్పు రమేష్, రాముడోర, పూర్వవిద్యార్థులు కట్టారమేష్, తానం కొండల్‌రెడ్డి, ప్రవీణ్, హైమావతి, నలమాస మురళి, విద్యార్థులు, తదితరులున్నారు,

